నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రంగారెడ్డి · వికారాబాద్ · మేడ్చల్
మంగళవారం 19 మార్చి 2024
పేజీలు : 10

## సిబ్బందిని సంసిద్ధం చేయాలి - అధికారులకు కలెక్టర్ ఆదేశం

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 18) : రానున్న పార్లమెంటు ఎన్నికలలో విధులు నిర్వహించుటకు వివిధ శాఖల సిబ్బందికి సంబంధించి పూర్తి వివరాలు అందజేయాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ శశాంక జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మిగతా 2లో



# చేవెళ్ల గడ్డపై... హ్యాట్రిక్ ఖాయం

- ప్రత్యేక రాష్ట్రంలో వరుసగా మూడోసారి బీఆర్‌ఎస్ జెండా ఎగరేస్తాం
- కేసీఆర్‌కు ఈ విజయాన్ని బహుమతిగా ఇస్తాం
- కాసాని జ్ఞానేశ్వర్ విజయాన్ని ఎవ్వరూ ఆపలేరు
- మాజీ మంత్రి సబితారెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేల సమావేశం



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 18) : తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది మొదలు ఇప్పటివరకు వరుసగా జరిగిన రెండు పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై బీఆర్ఎస్ పార్టీ ఎదురులేని విజయాలు సాధించింది. అదే తరహాలో ఈసారి కూడా బీఆర్ఎస్ నుంచి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ విజయం ఖాయమని రాష్ట్ర మాజీ మంత్రి సబితా ఇందారెడ్డి అన్నారు. మిగతా 2లో

పదవ తరగతి పరీక్షలలో

## ఉత్తమ ఫలితాలు సాధించాలి

- వికారాబాద్‌లో పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్(మార్చి18)ః జిల్లాలో జరిగే పదవ తరగతి పరీక్షలు విద్యార్థులు నిర్భయంగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం 10వ తరగతి పరీక్షలు ప్రారంభం అయినందున జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి పట్టణంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. మిగతా 3లో

## పదవ తరగతి పరీక్షల్లో... పొరపాట్లకు తావివ్వొద్దు : జిల్లా కలెక్టర్ శశాంక

- శంషాబాద్‌లోని ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 18) : పదవ తరగతి పరీక్షలల్లో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. పదవ తరగతి పరీక్షలు సోమవారం నుండి ప్రారంభమైనవి. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లోని ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శశాంక ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రంలోని ఆయా గదులలో తిరుగుతూ.. మిగతా 2లో



## యువకుడి దారుణ హత్య

- మృతుడు మన్నెగూడకు చెందిన సంజీవ్ కుమార్
- దూరపు బంధువుపై అనుమానాలు వ్యక్తం
- నిందితుడిని పట్టుకునేందుకు పోలీసుల గాలింపు
- పరిగి డిఎస్పి కరుణ సాగర్ రెడ్డి




పూడూరు, మేజర్‌న్యూస్(మార్చి18)ః ఓ యువకుడు దారుణహత్యకు గురైన సంఘటన వికారాబాద్ జిల్లా పూడూరు మండల పరిధిలోని చన్గోముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. పరిగి డీఎస్పీ కరుణాసాగర్ రెడ్డి, సిఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని మన్నెగూడ గ్రామానికి చెందిన సంజీవ్ కుమార్(35) కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుసున్నారు. మిగతా 3లో

# ఎన్నికలు పకడ్బందీగా నిర్వహిస్తాం...

- మేడ్చల్ కలెక్టరేట్‌లోనే నామినేషన్ల స్వీకరణ
- ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు
- మల్కాజిగిరి నియోజకవర్గంలో ఏడు సెగ్మెంట్లు
- 37,28,417 లక్షల మంది ఓటర్లు
- 3,228 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు
- 19,448 మంది సిబ్బంది నియామకం
- మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 18)ః లోక్‌సభ స్థానానికి ఎన్నికలను పకడ్బందీగా నిర్వహిస్తామని, రానున్న లోకసభ సాధారణ ఎన్నికలు - 2024 కు మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు, అందుకు పాత్రికేయులు తమ వంతుగా సహకరించాలని జిల్లా కలెక్టర్, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి గౌతం పోట్రు అన్నారు. ఈ ఎన్నికలను పురస్కరించుకుని మేడ్చల్ - మల్కాజిగిరి పరిధిలో తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ సోమవారం ( మార్చి 18 న ) కలెక్టరేట్ లో జిల్లా విలేఖరుల కు వివరించారు. దేశంలోనే అతి పెద్ద పార్లమెంట్ నియోజక వర్గం ..మల్కాజిగిరి: దేశంలోనే అతి పెద్ద పార్లమెంట్ నియోజక వర్గమైన మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో 7 అసెంబ్లీ సెగ్మెంట్ లున్నాయని, అందులో 5 నియోజక వర్గాలు మేడ్చల్ జిల్లా పరిధిలోకి రానుండగా ఒకటి రంగా రెడ్డి జిల్లా (ఎల్.బి.నగర్ ) పరిధిలోకి, మిగతా 3లో

## మంత్రులను మర్యాద పూర్వకంగా కలిసిన చల్లా





రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 18) : ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కార్పొరేషన్ల చైర్మన్ల జాబితాలోని అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా నియమితులైన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి సోమవారంనాడు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను, రోడ్లు – భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని, నీటిపారుదల, ఆహారం మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రులకు శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ చల్లా కవిత బాల్ రెడ్డి, కార్పొరేటర్ సిద్దాల మౌనిక శ్రీశైలం,చల్లా శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కర్మాంఘాట్ హనుమాన్ టెంపుల్ మాజీ డైరెక్టర్ వెంకటేష్ గౌడ్, పైళ్ల శేఖర్ రెడ్డి, మురళి గౌడ్, విజయ్ రెడ్డి, సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి పరీక్షల్లో... పొరపాట్లకు తావివ్వొద్దు : జిల్లా కలెక్టర్ శశాంక



**మొదటిపేజీ తరువాయి...** పరీక్ష నిర్వహణ తీరును నిశితంగా గమనించారు. కలెక్టర్ పరీక్ష గదులను పరిశీలించి, పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు కేంద్రంలో కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులు ఇబ్బంది పడకుండా తగిన మౌలిక సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు. విద్యార్థుల హాజరు గురించి కలెక్టర్ ఆరా తీశారు. పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని చీఫ్ సూపరింటెండెంట్ కు కలెక్టర్ సూచించారు. క్షుణ్ణంగా తనిఖీలు చేసిన మీదట విద్యార్థులను పరీక్ష కేంద్రంలోనికి అనుమతించాలని అన్నారు. ఎట్టి పరిస్థితులలో ఎవరు కూడా పరీక్షా కేంద్రాలలోకి సెల్ ఫోన్ తీసుకుని వెళ్లకుండా పకడ్బందీగా చెక్ చేయాలని, పరీక్ష కేంద్రాలకు ఎవరికి సెల్ ఫోన్ అనుమతి లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పోలీసు సిబ్బంది విధుల్లో ఉండేలా చూసుకోవాలన్నారు. విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా మెడిసిన్ అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా, తు.చ తప్పకుండా నిబంధనలు అమలయ్యేలా పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ అన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట శంషాబాద్ తహశీల్దార్ నాగమణి, సంబంధిత అధికారులు, ఉన్నారు.

# ప్రశాంత వాతావరణంలో...ఎన్నికల నిర్వహణ

### - విలేకరుల సమావేశంలో కలెక్టర్ శశాంక వెల్లడి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 18) : ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ జరుగుతుందని జిల్లా కలెక్టర్ శశాంక వెల్లడించారు. అందుకు గాను అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక తెలిపారు. పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ వెలువడిన సందర్భంగా సోమవారం నాడు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శశాంక పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... భారత ఎన్నికల సంఘం షెడ్యూల్ వెలువరించిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి తక్షణమే అమలులోకి వచ్చిందని తెలిపారు. నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 25 వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26న నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. జూన్ 6వ తేదీతో ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని తెలిపారు. ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చినందున అనుమతులు లేకుండా ఎటువంటి సభలు, సమావేశాలు నిర్వహించరాదని సూచించారు. ముందస్తుగా అనుమతి తీసుకున్న మీదటే సభలు, సమావేశాలు, ఎన్నికల ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లాలో ఎం.సీ.సీ, సర్వేలెన్స్ బృందాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను, వీడియో సర్వేలెన్సు బృందాలను, ఎం.సీ.ఎం.సీ కమిటీ, ఇతర కమిటీలను ఏర్పాటు చేశామని, నోడల్ అధికారులను నియమించామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘించే వారిపై సంబంధిత చట్టాలను అనుసరిస్తూ కేసులు నమోదు చేస్తామని అన్నారు. కోడ్ ఉల్లంఘన గురించి ప్రజలు నేరుగా 1950 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చని, అలాగే సీ-విజిల్ యాప్ ను కూడా ఎన్నికల సంఘం అందుబాటులో ఉంచిందన్నారు. ఈ యాప్ ద్వారా కోడ్ ఉల్లంఘన అంశాలు లైవ్ ఫోటోలు, వీడియోలు తీసి ఈ.సీ దృష్టికి తీసుకురావచ్చని సూచించారు. ఎన్నికల నియమావళి అమలు తీరు పర్యవేక్షణకై జిల్లా స్థాయిలో ఇంటెలిజెన్స్ కమిటీని నెలకొల్పామని తెలిపారు. 85 ఏళ్ళు పైబడిన వృద్ధులు, దివ్యాంగ ఓటర్లు ఇంటి నుండి ఓటు వేసే వెసులుబాటు ఉందని, ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన ఐదు రోజులలోపు, అంటే ఏప్రిల్ 22వ తేదీ లోపు 12-డి ఫారం భర్తీ చేసి బీ.ఎల్.ఓలకు ఇవ్వాల్సి ఉంటుందని కలెక్టర్ సూచించారు. ఈ మేరకు ముందస్తుగానే వారికి బీఎల్ఓ ల ద్వారా 12 – డీ ఫారంలు అందజేయబడతాయని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని వర్గాల వారు సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో అదనపు పోలీసు బలగాలతో పాటు, ప్రత్యేక నిఘా ఉంటుందని అన్నారు. పరిస్థితులను బట్టి పోలింగ్ నాటికి వీటి సంఖ్య మారే అవకాశాలు ఉంటాయన్నారు. ప్రజలు తగిన ఆధారాలు లేకుండా రూ. 50 వేలకు మించి నగదు తో ప్రయాణించవద్దని, తనిఖీలలో జప్తు చేసిన సొమ్మును జిల్లాలో ఏర్పాటు చేసే గ్రీవెన్స్ కమిటీకి అప్పగిస్తామని, ఆ కమిటీకి తగిన ఆధారాలు సమర్పించినట్లయితే గ్రీవెన్స్ కమిటీ వాటిని పరిశీలించి నగదు విడుదల చేస్తుందని తెలిపారు. తనిఖీ బృందాలకు ప్రజలు సహకరించాలని సూచించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత శాసన సభ ఎన్నికలలో తమ సహకారం అందించిన విధంగానే ఈ పార్లమెంటు ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు తమ వంతు సహకారం అందించాలని పత్రికేయులను కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, శంషాబాద్ ఏసీపీ కె.ఎస్.రావు, సీపీఓ సౌమ్య, డీపీఓ సురేష్ మోహన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సిబ్బందిని సంసిద్ధం చేయాలి

### - అధికారులకు కలెక్టర్ ఆదేశం

**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలలో విధులు నిర్వహించుటకు ఆయా శాఖల ద్వారా అందించే సిబ్బంది వివరాలు పూర్తి స్థాయిలో అందించాలని సూచించారు. సిబ్బందికి సంబంధించిన ఇంటి చిరునామాలు, ఎపిక్ కార్డుల వివరాలు తప్పనిసరిగా అందించాలని, ఇంకా వివరాలు అందించని శాఖల వారు వెంటనే జిల్లా పరిశ్రమల శాఖ వారికి అందించాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం షెడ్యూల్ వెలువరించిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి తక్షణమే అమలులోకి వచ్చిందని, జూన్ 6వ తేదీ వరకు ఇది అమలులో ఉంటుందని తెలిపారు. సిబ్బందికి ఎలాంటి సెలవులు ఇవ్వరాదని తెలిపారు. కార్యాలయాలలో ఎలాంటి క్యాలెండర్స్, ప్రభుత్వ పబ్లిసిటీ మెటీరియల్ లేకుండా చూడాలని ఆదేశించారు. ప్రతి కార్యాలయంలో స్వీప్ లో భాగంగా సమావేశం నిర్వహించి అందరూ ఓట్ వేసే విధంగా ప్రోత్సహించి నివేదికను పిడి డీఆర్డీఏ కు అందజేయాలని అన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించరాదని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల గడ్డపై... హ్యాట్రిక్ ఖాయం

**మొదటిపేజీ తరువాయి...** ఎన్నికల వ్యూహంపై చర్చించేందుకు సోమవారం నాడు సబితారెడ్డి ఇంట్లో సమావేశమైన పార్లమెంట్ పరిధిలోని రంగారెడ్డిలోని కొన్ని నియోజకవర్గాలు, వికారాబాద్ జిల్లా పరిధిలోని మూడు నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని తీర్మానించారు. ఈ సందర్భంగా వారంతా ముక్తకంఠంతో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గారి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బీఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని, ఈ సారి కూడా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇస్తామన్నారు. పార్టీ రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుండి పోటీ చేస్తున్నారని, ఆ ఇద్దరిని ఓడించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల నుండి వ్యతిరేకత ఎదుర్కొంటుందని, కేసీఆర్‌పై ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారని నేతలు పేర్కొన్నారు. త్వరలో పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో సన్నాహక సమావేశాలు నిర్వహిస్తామని ప్రకటించారు. పార్టీ అభ్యర్థి గెలుపునకు బీఆర్ఎస్‌కు చెందిన ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.

## శాంతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నిక చెల్లదు అధ్యక్షులు మహేందర్‌రెడ్డి

గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 18) : నూతనంగా ఏర్పాటు చేసిన శాంతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నిక చెల్లుబాటు కాదని అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి అన్నారు. బీజేఎంసీ శాంతినగర్ కాలనీలో ఆదివారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కాగా ఆయన సోమవారం ఈ వ్యాఖ్యలు చేయడం సర్వత్రా ఆసక్తిని రేకెత్తించాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం అధ్యక్షుడిగా ఉన్న తన అనుమతి లేకుండా నూతన కమిటీని ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. తనతో పాటు కమిటీ సభ్యులు ఎవరూ రాజీనామా చేయలేదని తెలిపారు. సమస్యలను పక్కన పెట్టి సభ్యులు లేని సమయంలో ఎన్నికలు నిర్వహించడం పట్ల ఆయన విస్మయం వ్యక్తం చేశారు. మొదటి స్థానికంగా ఉన్న మంచినీటి సమస్య పరిష్కరించిన తర్వాత కాలనీవాసులతో చర్చించి నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో శాంతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అనంతరాజు, భాస్కర్, సుదర్శన్ గౌడ్, శోభారెడ్డి, రేణుక, శాంత, నర్సింహ్మ, తదితరులు పాల్గొన్నారు.

## బొర్రా జ్ఞానేశ్వర్‌కు శుభాకాంక్షలు తెలిపిన బీజేఎంసీ కాంగ్రెస్ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 18) : తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ కో ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఆయనను పార్టీ నాయకులు, కార్యకర్తలతో తరలివెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను కలిసిన వారిలో ఉపాధ్యక్షుడు తలారి ప్రేమ్‌కుమార్, బీసీ సెల్ అధ్యక్షులు అంకం శ్రీనివాస్, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షులు దప్పు నవీన్‌కుమార్, మాజీ ఎంపీటీసీ భోగాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్ శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎన్నికల ప్రచార సభలకు ముందస్తుగా అనుమతి తీసుకోవాలి

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణ రెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి18):ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు, ఇతర కార్యక్రమాల కోసం ముందస్తుగానే దరఖాస్తు చేసుకుని అనుమతి పొందాల్సి ఉంటుందని కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు.సోమవారం కలెక్టర్ ఛాంబర్ నందు ఆయన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కేంద్ర ఎన్నికల సంఘం లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందన్నారు. రాజకీయ పార్టీలకు, నాయకులకు, అభ్యర్థులకు ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు అనుమతులు తీసుకోవాలని, కనీసం 48 గంటల ముందు సువిధ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని, రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలులేదని అన్నారు. మతం, కులం, ప్రాంతీయ అంశాలను ప్రస్తావిస్తూ విద్వేషాలు చెలరేగేలా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడటం, తప్పుడు ప్రచారాలు చేయడంపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాల్లో, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ప్రచారం నిర్వహించరాదని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లాలో ఎంసిసి, సర్వేలెన్స్ బృందాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను, వీడియో సర్వేలెన్సు బృందాలను, ఎంసీఎంసీ కమిటీ, ఇతర కమిటీలను ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ఫిర్యాదులను 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సి-విజిల్ యాప్ ద్వారా చేయవచ్చని సూచించారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడినందున రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగులు,ఫోటోలను ప్రభుత్వ కార్యాల యాల్లో 24 గంటల వ్యవధిలో, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ పెట్రోల్ బంక్ తదితర పబ్లిక్ ప్లేస్ లలో 48 గంటల వ్యవధిలో, అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో పూర్తి స్థాయిలో తొలగించాలన్నారు. కాగా, జిల్లాలో కరపత్రాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు ముద్రించే సమయంలో ప్రింటింగ్ ప్రెస్ ఫోన్ నెంబర్, అదేవిధంగా ఎవరు ప్రింట్ చేయమన్నారు వారి ఫోన్ నెంబర్ తప్పనిసరిగా పేర్కొనాలని, ఈ అంశాన్నిఅన్ని ప్రింటింగ్ ప్రెస్ యజమానులు పాటించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల ప్రచార ప్రకటనలు, కరపత్రాలలో ముద్రించే అంశాలు, ఇతర ప్రచార అంశాలకు సంబంధించి తప్పనిసరిగా ఎంసిఎంసి ద్వారా ముందస్తుగానే అనుమతి తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, దీనిని పరిగణలోకి తీసుకొని సజావుగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన రేట్ చార్ట్ ప్రకారం ఎన్నికల వ్యయాన్ని లెక్కించడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, జడ్పి సిఇఓ సుధీర్, ఆర్డిఓ వంశీ చంద్ర, ఎన్నిల విభాగం సూపరిండెంట్ శ్రీనివాస్ , వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచి 100 శాతం పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలి

- టెలికాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్

సి. నారాయణ రెడ్డి ఆదేశం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (మార్చి18):ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచి 100 శాతం పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు.సోమవారం ఉదయం టెలికాన్ఫరెన్స్ ద్వారా ఆయన సంబంధిత అధికారులకు సిసి రోడ్లకు సంబంధించి, లేబర్ మొబిలైజేషన్ కు సంబంధించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు.గ్రామ పరిధిలో ఎన్ఆర్ఇజిఎస్ వ్యవస్థను బలోపేతం చేస్తూ కూలీల సంఖ్య ను పెంచుతూ పనులు 100 శాతం పనులు పూర్తి చేయించాలని తెలిపారు. గ్రామాలలో జాబ్ కార్డు ఉన్న వారందరికీ పని కల్పిస్తూ ముందుకు వెళ్లాలని ఆదేశించారు.అనుకున్న అంచనా ప్రకారం కూలీల సంఖ్య ను పెంచుకోవాలన్నారు.గ్రామా పరిధిలో ఉండే చిన్న చిన్న సమస్యలను మండల అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఇప్పటివరకు పూర్తి అయిన వాటికీ ఎఫ్‌టిఓ తప్పని సరిగా జనరేట్ చేయాలనీ, ఏ మండలం లో ఏ తేది వరకు ఎఫ్‌టిఓ జనరేట్ అయినది, ఇంకా చేయాల్సినవి ఎన్ని ఉన్నవి చెక్ చేసుకొని ఆ మండలాల టిఏ లందరూ ప్రణాళిక ప్రకారం ఎఫ్‌టిఓ జనరేట్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారుల కు ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్సు లో డిఆర్‌డిఓ శ్రీనివాసులు,జిల్లా పంచాయతీ అధికారి సుధారాణి ,సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షలలో

# ఉత్తమ ఫలితాలు సాధించాలి

మొదటిపేజీ తరువాయి...

ఈ సందర్భంగా ప్రతి గదికి వెళ్లి పరిశీలిస్తూ పరీక్షలు రాసే విద్యార్థులు పక్క వారితో మాట్లాడరాదని, మాస్ కాపీయింగ్ జరుగకుండా జాగ్రతలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలలో 240 మంది విద్యార్థులకు గాను 239 మంది విద్యార్థులు హాజరయారని, ఒక్కరు గైర్హాజరు అయ్యారని చీఫ్ సూపరిండెంట్ కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, ప్రతి ఒక్కరిని తనిఖీ చేసిన తర్వాత లోనికి పంపాలని, సెల్ ఫోన్ ను అనుమతించవద్దని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా చూడాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరిండెంట్ సునీత, వినయకుమార్ అబ్జర్వర్, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# ఎన్నికలు పకడ్బందీగా నిర్వహిస్తాం...

మొదటిపేజీ తరువాయి...

మరొకటి హైదరాబాద్ జిల్లా పరిధిలోని ( కంటోన్మెంట్ నియోజక వర్గం ) పరిధిలో కి వస్తుందన్నారు. ఇది జనరల్ నియోజక వర్గమనీ, ఇక్కడి నుంచి ఎవరైనా పోటీ చేయవచ్చునీ, అలాగే, ఎక్కడి ఓటరైనా పోటీ చేయవచ్చన్నారు.

**ఏప్రిల్ 18 న నోటిఫికేషన్:** ఈ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ ఏప్రిల్ 18 న జారీ కానుందని, అప్పటి నుంచి ఏప్రిల్ 25 వరకు నామినేషన్లు దాఖలు చేసుకోవచ్చన్నారు. అలాగే, ఏప్రిల్ 26 న స్క్రూటినీ, 29 న నామినేషన్ల ఉపసంహరణ తుది గడువు ఉంటుందన్నారు. ఇక పోలింగ్ మే 13న, ఓట్ల లెక్కింపు జూన్ 4న ఉంటుందన్నారు.

**మేడ్చల్ జిల్లా కలెక్టరే రిటర్నింగ్ అధికారి**

**- మేడ్చల్ కలెక్టరేట్ లోనే నామినేషన్ల స్వీకరణ:**

మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గానికి, మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించ నున్నారు. ఈ నియోజకవర్గానికి సంబంధించిన నామినేషన్ల స్వీకరణ కూడా మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ లోనే ఉంటుంది. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు అన్ని వర్కింగ్ రోజుల్లో , వచ్చే నెల 18 నుంచి 25 వరకు నామినేషన్లు దాఖలు చేసుకోవచ్చు. నామినేషన్ తో పాటు అఫిడవిట్ కూడా ఫైల్ చేయాల్సి ఉంటుంది.

**అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్స్ వివరాలు:**నియోజకవర్గంలోని ఏడు నియోజక వర్గాలకు ఏడుగురు అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్స్ గా వ్యవహరించనున్నారు. ఇందులో, కె . వెంకట్ ఉపేందర్ రెడ్డి...ఆర్.డి.వో కీసర - మేడ్చల్ నియోజక వర్గానికి, సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవి కిరణ్ - మల్కాజిగిరి నియోజక వర్గానికి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్..సైదులు పులి - కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి, జోనల్ కమిషనర్ కూకట్పల్లి ..అభిలాష అభినవ్ -కూకట్పల్లి నియోజక వర్గానికి, అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య - ఉప్పల్ నియోజక వర్గానికి, జోనల్ కమిషనర్ ఎల్.బి.నగర్ ముకుంద్ రెడ్డి - ఎల్.బి.నగర్ నియోజక వర్గానికి, సి.ఈ.వో సికింద్రాబాద్ కంటోన్మెంట్ ..మధుకర్ నాయక్ - కంటోన్మెంట్ నియోజక వర్గానికి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు గా వ్యవహరిస్తారు.

**మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గంలో 37,28,417 మంది ఓటర్లు:**

దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గమైన మల్కాజిగిరి నియోజక వర్గంలో 7 సెగ్మెంట్లలో కలిపి, 2024 ఫిబ్రవరి 8న ముద్రించిన ఫైనల్ రోల్ ప్రకారం 37,28,417 మంది ఓటర్లు ఉన్నారని కలెక్టర్ గౌతం వెల్లడించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత దాదాపు 5 లక్షల మంది ఓటర్లు పెరిగినట్లు కలెక్టర్ చెబుతూ, వచ్చే నెల నోటిఫికేషన్ విడుదల అయ్యేనాటికి మరింత మంది ఓటర్లు పెరిగే అవకాశం ఉందన్నారు.

**మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గంలో 3,228 పోలింగ్ కేంద్రాలు:**

మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గంలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో కలిపి 3,228 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, ఇందులో 3,199 జనరల్ పోలింగ్ కేంద్రాలు, 29 ఆగ్జిలరి పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు.



జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ

**అమలులోకి ఎన్నికల కోడ్:** ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో, ఎన్నికల కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులోకి వచ్చిందని కలెక్టర్ పేర్కొంటూ, అధికారికంగా ఎటువంటి శంఖుస్థాపనలు గానీ, ప్రారంభోత్సవాలు కానీ ఉండవని, అలాగే, అనుమతులు లేకుండా ఎటువంటి ప్రచారం గానీ నిషేధం అన్నారు. ప్రచారానికి ముందు 48 గంట లకు ముందు అనుమతులు సువిధ యాప్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఆన్లైన్ ప్రచారానికైనా అనుమతులు తప్పనిసరి అన్నారు. పేపర్ ఆడ్స్ కు, టి వి, యూట్యూబ్, సోషల్ మీడియాకు ఆడ్స్ కు కూడా సర్టిఫికేషన్ ఉన్న వాటికి మాత్రమే ఇచ్చుకోవాలన్నారు. లేదంటే ఎన్నికల కోడ్ వయోలేషన్ కిందకే వస్తుందని కలెక్టర్ చెప్పారు.

**కలెక్టరేట్‌లో కాల్ సెంటర్:**

ఈ నేపధ్యంలో మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ లో కాల్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామని, ఇది 24 గంటలు పనిచేస్తుందన్నారు. ఓటర్ జాబితాలో పేరు మిస్ అయిన వారు ఈ సెంటర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేసుకోవచ్చన్నారు.

**కౌంటింగ్ సెంటర్స్:**

మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గంలోని మేడ్చల్, మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్,కూకట్పల్లి, ఉప్పల్ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు కీసర మండలం, బోగారం లోని హోలీ మేరీ కాలేజీలో, ఎల్.బి.నగర్ నియోజక వర్గం ఓట్లు...సరూర్ నగర్ స్టేడియం లో, అలాగే కంటోన్మెంట్ నియోజక వర్గం ఓట్లు బేగంపేట లోని వెస్లీ కాలేజీ లో లెక్కించనున్నారు.

**ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి, వి.వి.టి టీమ్ ల నియామకం:**

నియోజక వర్గంలో ఎన్నికల పై నిగా పెట్టేందుకు 15 ఎఫ్.ఎస్.టి, 14 ఎస్.ఎస్.టి, 17 ఎం.సి.సి, 28 వి.ఎస్.టి, 5 వి.వి.టి, 5 గురు అసిస్టెంట్ ఎక్స్ పెండిచర్ అబ్జర్వర్స్ ను, ఐదు అకౌంటింగ్ టీమ్స్ ను ఏర్పాటు చేశారు.

**19,448 పోలింగ్ సిబ్బంది:**

ఈ ఎన్నికల కోసం జిల్లా మొత్తం 19,448 మంది సిబ్బంది అవసరమని గుర్తించారు. ఇందులో ప్రేసిడింగ్ ఆఫీసర్స్ 3,679 మంది, ఇతర పోలింగ్ సిబ్బంది 11,037 మంది 700 మంది అబ్జర్వర్లు, 313 మంది సెక్టోరియల్ ఆఫీసర్స్, 313 మంది రూట్ ఆఫీసర్స్, 3199 మంది బూత్ స్థాయి అధికారులు అవసరమని జిల్లా కలెక్టర్ పేర్కొంటూ, వీరి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# యువకుడి దారుణ హత్య

మొదటిపేజీ తరువాయి... సంజీవ్‌కుమార్ కు దోమ మండలం బొంపల్లి గ్రామానికి చెందిన అనితతో 14 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. ఆదివారం రాత్రి ఎనికేపల్లి శివారులోని ఓ వెంచర్లో దుండగులు బీర్ బాటిల్ తో తలపై మోది హత్య చేసినట్లు తెలిపారు. మృతుడికి దూరపు బంధువైన గోపాల్ అనే వ్యక్తి ఆదివారం సాయంత్రం 6 గంటల సమయంలో తన కారులో సంజీవ్‌కుమార్‌ను ఎక్కించుకొని వెళ్లినట్లు స్థానికులు తెలిపినట్లు తెలిపారు. రాత్రి నుంచి గోపాల్ మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్ కావడంతో అనుమానాలు వ్యక్తం చేస్తున్నామన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో మొబైల్ ఫోన్‌ను ట్రేస్ చేసి నిందితుడిని త్వరలోనే పట్టుకుం టామని ఆయన తెలిపారు. సంజీవ్‌కుమా ్‌ను గోపాల్ ఒక్కడే హత్య చేశాడా లేక అతనికి ఇంకా ఎవరైన సహకరించారనే విషయాలు గోపాల్ పట్టుబడితే తెలుస్తాయన్నారు.సంఘటన స్థలాన్ని డాగ్ స్క్వాడ్ మరియు క్లూస్ టీం బృందాలు పరిశీలించారు. సంజీవ్‌కుమార్ మృతదేహాన్ని పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించమన్నారు.మృతుని తల్లి పద్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చే సుకుని దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ కరుణాసాగర్ రెడ్డి తెలిపారు.



మృతుని తలపై బలమైన గాయం.

ఈ కేసు విచారణ ఎస్పీ కోటిరెడ్డి ఆదేశాలమేరకు పరిగి డీఎస్పీ కరుణాసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో పరిగి సీఐ శ్రీనివాస్ దర్యాప్తు చేస్తున్నారు.

# 150 మంది కాంగ్రెస్ పార్టీలో చేరికలు





బాలాపూర్ మేజర్ న్యూస్ ( మార్చి 18): 10వ డివిజన్ జే ఎన్ ఎన్ యు ఆర్ ఎమ్ కాలనీకి చెందిన సుమారు 150 మంది  కాంగ్రెస్ పార్టీ లో చేరారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పదవ డివిజన్ ఇందిరమ్మ కాలనీకి జె ఎన్ ఎన్ యు ఆర్ ఎం కాలనీకి చెందిన సుమారు 150 మంది కాంగ్రెస్ పార్టీ పరిపాలనకు ఆకర్షితులై భద్ర మోని మధు ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ విడి  కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కిచ్చేన్న గారి లక్ష్మారెడ్డి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి చిగురింత పారిజాత నర్సింహారెడ్డిహాజరై, వారి సమక్షంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డిమాట్లాడుతూ... ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మీద పూర్తిగా నమ్మక ఉందన్నారు. కాంగ్రెస్ పాలనలో సంపూర్ణంగా ఉందని పలువురు నేతలు కార్యకర్తలు చేరుతున్నందుకు వాళ్లందరి అభినందిస్తూ...నిరుపేదలకు ఆరు గ్యారంటీలు పక్కా అందుతాయని తెలిపారు. మేయర్ మాట్లాడుతూ... ప్రజా పాలన కాంగ్రెస్ పార్టీని, బి ఆర్ ఎస్ పార్టీ దొరల పార్టీని ఆ పార్టీని  తరిమి కొడదామని అన్నారు. ఎంతో మంది నిరుపేదలకు అండగా నిలిచి కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, రాళ్ల గూడెం శ్రీనివాసరెడ్డి,ఎర్ర జైహింద్, అధ్యక్షుడు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, యువజన సంఘం అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి హనుమంత రెడ్డి, శ్రీరామరెడ్డి, బాలింగని జంగయ్య, సుభాన్ యాదవ్, సామ ప్రభాకర్ రెడ్డి, బోయపల్లి వెంకట్రెడ్డి, ఆనంద్, నరసింహ, ఎల్లేష్, కాలనీవాసులు మహిళలు అభిమానులు యువకులు  తదితరులు పాల్గొన్నారు.

# నాబార్డ్ అందించే దీర్ఘకాలిక రుణ పరిమితిని పెంచాలి

## ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 18 )సహకార బ్యాంకుల ద్వారా నాబార్డ్ అందించే దీర్ఘకాలిక రుణ పరిమితిని రూ. 1.50 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచాలని ఆమనగల్లు పిఏసిఎస్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ కోరారు. ఆమనగల్లు డిసిసిబి పరిధిలో ఎకరా భూమి రూ.3 కోట్ల వరకు ధర పలుకుతున్న నేపథ్యంలో దీర్ఘకాలిక రుణ పరిమితిని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. హైదరాబాదులోని నాబార్డ్ కార్యాలయ సమావేశ భవనంలో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వివిధ రుణాల పరిమితి పెంచకపోవడం వల్ల రైతులు ప్రైవేట్ బ్యాంకులను ఆశ్రయిస్తున్నారని, నాబార్డ్ ద్వారా అందించే రుణాలు, సబ్సిడీల చెల్లింపు అమలు లో సహకార సంఘాల పాలకవర్గాల ను భాగస్వాములను చేయాలని డిసిసిబి ద్వారా నాబార్డ్ అధికారులకు వెంకటేష్ విజ్ఞప్తి చేశారు . ఈ నేపథ్యంలో నాబార్డ్ అధికారులు డిసిసిబి పాలకవర్గం, అధికారులతోప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో నాబార్డు సిజిఎం చింతల సుశీల, ఆర్బిఐ సిజిఎం ప్రబోటి సమల్, నాబార్డు జిఎం పి.టి.ఉష, డిసిసిబి వైస్ చైర్మన్ వెంకటయ్య, డైరెక్టర్ గంప వెంకటేష్ , సీఈఓ లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు. సమావేశంలో రుణపరిమితి పెంపు, సహకార రంగం బలోపేతం తదితర విషయాలపై చర్చించారు. సహకార బ్యాంకుల ద్వారా 6 నుంచి 8 ఎకరాల లోపు ఓవరాల్ రుణాలుగా అందిస్తున్న రుణ పరిమితి రూ. 40 లక్షల నుంచి రూ.కోటి కి పెంచాలని, ఎడ్యుకేషన్ లోను రూ. 25 లక్షల నుంచి రూ. 60 లక్షలకు పెంచాలని అధికారులను కోరినట్లు వెంకటేష్ తెలిపారు. సబ్సిడీ రుణాలను వచ్చే నెల నుంచి అందిస్తామని నాబార్డ్ అధికారులు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. సహకార సంఘాల ద్వారా ఇచ్చే రుణాలపై పరిమితి విధించడం కారణంగా రైతులు ప్రైవేటు బ్యాంకులను ఆశ్రయించి నష్టపోతున్నారని సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకుపోయినట్లు ఆయన వివరించారు. డి సి సి బి పాలకవర్గం చేసిన ప్రతిపాదనలను బోర్డు దృష్టికి తీసుకు పోతా మని నాబార్డ్ అధికారులు తెలిపినట్లు వెంకటేష్ వివరించారు. సమావేశంలో డిసిసిబి డైరెక్టర్లు విష్ణువర్ధన్ రెడ్డి ,మంజుల రెడ్డి, రంగారెడ్డి ,వంశీ రెడ్డి, భూపాలరావు ,నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కృపతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

## పోచారం గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాళ్లపల్లి వెంకటేష్



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (మార్చి 18) : శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి క్రుపతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పోచారం గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాళ్ళపల్లి వెంకటేష్ అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పోచారం గ్రామంలో ఆయన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సుమారుగా రూ. 25 వేల రూపాయల విలువగల గంటను దేవాలయానికి బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కృపతో ప్రజలంతా సుఖసంతోషాలతో, పాడిపంటలతో సుభిక్షంగా వర్ధిల్లాలని ఆ లక్ష్మీ నరసింహ స్వామిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ ఏడాది పాటు వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని రైతులంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. అనంతరం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని చెప్పారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో శ్రీ లక్ష్మీ నరసింహ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# చల్లా నర్సింహారెడ్డికి సన్మానం



కందుకూరు, మేజర్న్యూస్ (  మార్చి 18): రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహరెడ్డికి ప్రభుత్వం అర్బన్ ఫైనాన్స్ మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్గా నియమించింది. ఈ సందర్భంగా సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు సయ్యద్ అజీజ్ ఆద్వర్యంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మాంచి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వరికుప్పల బాబు, కత్తుల వెంకటేష్, సంగెం మహేందర్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రంతో ఎంతో మేలు..



మణికొండ, మేజర్ న్యూస్ (మార్చి 18)ః చలివేంద్రంతో ఎంతో మేలు జరుగుతుందని నరేందర్రెడ్డి అన్నారు. మణికొండ మున్సిపల్లోని మాంగల్యం పౌండేషన్ చైర్ పర్సన్ కీర్తిలతా గౌడ్ జన్మదినం సందర్భంగా మణికొండలోని పౌండేషన్ ఆద్వర్యంలో చలివేంద్రం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలివేంద్రంతో ఎండాకాలంలో వాహనదారులకు, స్థానికులకు దప్పిక తీర్చుకొవడానికి చల్లటి మజ్జిగతో ఉపశమనం పోందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మణికొండ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి, వీఆర్ఫర్యు సెక్రటరీ సీతారాం దాస్, వీఆర్ఫర్ మేనేజింగ్ ట్రస్టి అందె లక్ష్మణ్రావు, స్థానిక నాయకులు డాక్టర్ ప్రభ, శివగంగ, ఆరిఫ్, లక్ష్మీనారాయణ, భాను, విష్ణు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళకు ఆమనగల్లు పోలీసుల చేయూత



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 18 )ఆమనగలు పట్టదానికి చెందిన నిరుపేద మహిళకు ఆమనగల్లు పోలీసులు సహాయం చేసి చేయూతనందించారు. దీనికి సంబంధించి వివరాల్లోకి వెళ్తే ఆమనగల్లు పట్టణంలో నివాసం ఉంటున్న ముస్లిం మైనార్టీ మహిళలకు ఎలాంటి జీవనాధారం లేకపోవడంతో పవిత్ర రంజాన్ మాసంలో ఆమనగల్ ఎస్సై బలరాం ఆధ్వర్యంలో పోలీసులు నెల రోజులు సరిపడా కిరాణా సామాగ్రిని మహిళకు అందించి చేయూత అందించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది కానిస్టేబులు పాల్గొన్నారు.



మాజీ మంత్రి, మాజీ పార్లమెంట్ సభ్యులు తూళ్ళ దేవేందర్ గౌడ్ జన్మదినం పురస్కరించుకుని సోమవారం ఆయన నివాసంలో కందుకూరు మండలం బీజేపీ, బీజేవైయం నాయకులు బూర దీలీప్ గౌడ్, శ్రీనివాస్ జీ, వరుణ్లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మేజర్న్యూస్, కందుకూరు

# పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా

# అన్నీ నిబంధనలను పకడ్బందీగా అమలు చేద్దాం

- నిబంధనలను విస్మరిస్తే చర్యలు తప్పవు
- సహాయ రిటర్నింగ్ అధికారి ఎం. శ్రీనివాస్ రావు వెల్లడి



ఎన్నికల అవగాహన కల్పిస్తూ న్న ఆర్డీవో శ్రీనివాస్ రావు

తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 18)ః పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పకడ్బందీ అన్నీ చర్యలు తీసుకొని ముందుకు సాగుదాం అని తాండూరు సెగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి (ఏ ఆర్ ఓ) ఎం. శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. ఎన్నికల నిబంధనలను ఎవరైనా విస్మరిస్తే చర్యలు తప్పావు అని ఆయన అన్నారు. తాండూరు పట్టణంలోనీ ఆర్.డి.ఓ.కార్యాలయంలో సోమవారం నాడు వివిధ మండలాల కు చెందిన తహాశీల్దార్, పోలిస్, మున్సిపల్, అధికారులతో కలిస ఎన్నికల కోడ్ గురించి అవగాహన సమావేశం నిర్వహించారు. ఎన్నికల కమిషన్ అమలు చేస్తున్న సువిద, సి, విజల్, సురక్ష, మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ తదితర వాటి గురించి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ యాభై వేల రూపాయలకు మించి ఎక్కడనైన తీసుకెళితే తగు ధ్రువ పత్రాలు మరియు రసీదులు దగ్గర పెట్టుకోవాలి అని లేనిచో సీజ్ చెయ్యాలి అని చర్చించారు. నిబంధనలను ఎవరైనా విస్మరిస్తే గట్టి చర్యలూ తీసుకోవాలి అని ఆర్డీవో శ్రీనివాస్ రావు పేర్కొన్నారు ఓటరుగా నమోదు ఇన ప్రతి ఒక్కరూ స్వేచ్ఛా యుత వాతావరణంలో ఎలాంటి ప్రలోబలకులోనూ కాకుండా ఓట్లు వేయాలి అని ఆయన అన్నారు. అక్రమ మద్యం, డబ్బులను, అరికట్టాడానికి తాండూరు ప్రాంతంలోని కోత్లపుర్, మైల్ వార్, బషీరాబాద్‌ల దగ్గర చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసినట్లు ఆర్డీవో శ్రీనివాస్ రావు పేర్కొన్నారు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున అన్నీ రాజకీయ పార్టీలు ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలి అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్‌లు తారసింగ్, కిషన్, వెంకటేష్, మున్సి పల్ కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి, ఎస్ఐలు కా షినత్, అశోక్, ఏ ఓ లావణ్యతో పాటు వివిధ శాఖల అధికారులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు

# నిబంధనలను పకడ్బందీగా అమలు చేస్తాం

- తాండూరు ప్రాంతంలో మూడు చెక్ పోస్ట్ లు ఏర్పాటు
- నిబంధనలను విస్మరిస్తే చట్ట రీత్యా చర్యలు
- తాండూరు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి వెల్లడి



తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 18)ః ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పకడ్బందీ అన్నీ చర్యలు తీసుకుంటామని తాండూరు డీఎస్పీ కె. బాలకృష్ణ రెడ్డి పేర్కొన్నారు. ఎవరైన నిబంధనల ను విస్మరిస్తే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ మేరకు సోమవారం నాడు ఆయన సూర్య దిన పత్రిక విలేకరితో మాట్లాడు తూ పలు విషయ లను చెప్పారు ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన వెంటనే పకడ్బందీ చర్యలకు శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే తాండూరు సబ్ డివిజన్ పరిధిలోని మూడు చోట్ల అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి పేర్కొన్నారు కర్ణాటక, తెలంగాణా రాష్ట్ర సరిహద్దుల్లోని కొత్లపూ ర్, మైల్వార్, నవానిగేల దగ్గర చెక్ పోస్ట్‌లు ఏర్పాటు చేసి పోలిస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ చెప్పారు ఈ చెక్ పోస్ట్‌లు అక్రమ మద్యం, డబ్బులను అరికట్టడానికి ఎంతగానో అడ్డు కట్ట పడుతుందని అన్నారు.

అవసరం అనుకుంటే ముమ్ముందు లోకల్ గా అంతారం, ఖంజాపుర్, గేట్ ల దగ్గర చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేస్తాం అని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఎన్నికల నేపథ్యంలో ఎప్పుడు అలార్ట్‌గా ఉండాలని తాండూరు టౌన్, కరాన్ కోట్ లో ఉన్న సర్కిల్ ఇన్స్పెక్టర్‌లతో పాటు పోలిస్ సబ్ డివిజన్ పరిధిలో ఉన్న బషీరాబాద్, యలల్, పెద్ద మూల, కోరన్ కోట్, పోలీస్ స్టేషన్‌ల సబ్ ఇన్స్పెక్టర్ లకు సిబ్బందికి ఆదేశాలు ఇచ్చినట్లు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల నిబంధనలను ప్రతి రాజకీయ పార్టీలు పాటించాలి అని నిబంధనలు విస్మరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

ఎన్నికల నిబంధనల మేరకు ఎవరు కుడా తమ తమ దగ్గర యాభై వేల రూపాయల కు మించి పెట్టుకోవద్దు అని, ఉన్నా కుడా వాటికి తగ్గ ఆధారాలు, డాక్యుమెంట్స్ చూపించాల్సి ఉంటుందని అన్నారు. లేనిచో డబ్బులను సీజ్ చేస్తాం అని డీఎస్పీ పేర్కొన్నారు ఎక్కడనైన చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరిగితే పోలీ స్ లకు సమాచారం ఇవ్వాలని డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి పేర్కొన్నారు.

## ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి

### కొడంగల్ సర్కిల్ సీఐ శ్రీధర్‌రెడ్డి



కస్తూర్‌పల్లి చెక్‌పోస్టును పరిశీలించిన కొడంగల్ సర్కిల్ సీఐ శ్రీధర్‌రెడ్డి

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 18): ఎన్నికల కోడ్ నేపథ్యంలో చెక్‌పోస్టుల దగ్గర ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని కొడంగల్ సర్కిల్ సీఐ శ్రీధర్‌రెడ్డి అన్నారు. సోమవారం కొడంగల్ మండల పరిధిలోని కస్తూర్‌పల్లి చెక్‌పోస్టును ఎస్సై భరత్‌రెడ్డితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ అక్రమ మద్యం, మాదక ద్రవ్యాలు, ప్రలోభ పర్చే వస్తువులు సరఫరా కాకుండా పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చెక్‌పోస్టుల వద్ద నియోజకవర్గంలోకి వచ్చే ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని పోలీసు సిబ్బందికి సూచించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో ప్రతీ ఒక్కరూ ఎన్నికల నియామావళిని పాటించాలన్నారు. తనిఖీల్లో సరైన ఆధారాలు లేకుండా రూ.50వేల కంటే ఎక్కువ డబ్బులు తీసుకువెళ్లినట్లయితే సీజ్ చేయడం జరుగుతుందన్నారు. అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్ళిలు, ఇతర అవసరాలకు డబ్బులను తీసుకెళ్తున్న వారు సరైన పత్రాలతో డబ్బులు తీసుకెళ్లాలని సూచించారు. నగదుకు సంబంధించిన తగిన ఆధారాలను వెంట ఉంచుకోవాలని తెలిపారు. ఎన్నికల నియామావళిని ప్రతీ ఒక్కరూ పాటిస్తూ వాహనాల తనిఖీలకు ప్రజలు సహకరించాలని కోరారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన 10వ తరగతి పరీక్షలు

- యాలాల మండలంలో పరీక్ష రాసిన విద్యార్థులు
- 715 మంది ● 05 మంది విద్యార్థులు గైర్హాజరు



యాలాల్, మేజర్‌న్యూస్ (మార్చి 18)ః

యాలాల మండలం పరిధిలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి యాలాల మండలంలో మొత్తం నాలుగు పరీక్ష కేంద్రాలలో 715 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు 710 మంది విద్యార్థులు హాజరయ్యారు,అధికారులు విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి పరీక్ష హాలులోకి అనుమతించారు. ఎలాంటి ఘటనలు జరగకుండా యాలాల ఎస్ఐ శంకర్ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. ఎస్ఐ శంకర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ... విద్యార్థులు ఎవరు ఆందోళనకు గురికాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలి అన్నారు. ఎవరైనా బయటి వ్యక్తులు వచ్చి బయట వ్యక్తులు విద్యార్థులకు వచ్చి మాస్ కాపీయింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా విద్యార్థులు అస్వస్థతకు గురైతే ప్రథమ చికిత్సలు అందించేందుకు యాలాల వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ సుధాకర్ రెడ్డి తెలిపారు.

## మాజీ హోంమంత్రి దేవేందర్ గౌడ్‌కు

# జన్మదిన శుభాకాంక్షలు

### తెలిపిన పరిగి మాజీ జడ్పీటిసి సభ్యులు చంద్రయ్య



మాజీ హోంమంత్రి టి. దేవేందర్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ జడ్పిటిసి సభ్యులు చంద్రయ్య

పరిగి మేజర్ న్యూస్ (మార్చి 18)ః

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం శాఖ మాజీ మంత్రి, రాజ్యసభ సభ్యులు టి. దేవేందర్ గౌడ్ జన్మదినం సందర్భంగా పరిగి మాజీ జడ్పీటిసి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పి.చంద్రయ్య సోమవారం హైదారాబాద్‌లోని దేవేందర్ గౌడ్ నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## వ్యక్తి అరెస్టు, మద్యం బాటిళ్లు స్వాధీనం

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మార్చి 18) : అక్రమంగా మద్యం బాటిళ్లను నిల్వ ఉంచి గుట్టుచప్పుడు గాకుండా అమ్మకాలు జరుపుతున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్న ఘటన పోచారం ఐటిసి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోచారం ఐటిసి ఇన్‌స్పెక్టర్ రాజు వర్మ తెలిపిన వివరాలు...పోచారం మున్సిపల్ పరిధిలోని ఓ ఇంట్లో పోలు భాస్కర్ గౌడ్(36) అనే వ్యక్తి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మద్యం బాటిల్లను ఇంట్లో నిల్వ ఉంచి ఎక్కువ ధరకు అమ్మకాలు జరుపుతు సోమ్ము చేసుకుంటున్నాడు. సమాచారం అందుకున్న ఎస్ఐ శివకృష్ణ సిబ్బందితో సోమవారం దాడి నిర్వహించి ఇంట్లో ఉన్న ఆఫీసర్ ఛాయిస్ 15, డెక్కన్ బ్లూ 38 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితున్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను మర్యాద పూర్వకంగా కలసిన మెట్టు గణేష్ యాదవ్



బట్టి విక్రమార్కను శాలువాతో సత్కరిస్తున్న మెట్టు గణేష్ యాదవ్.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్ (మార్చి 18) : పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మెట్టు గణేష్ యాదవ్ సోమవారం రాష్ట్ర ఉపముఖ్యంత్రి బట్టి విక్రమార్కను మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు. ఈ మేరకు పోచారం మున్సిపాలిటీలోని పలు సమస్యలను ఉపముఖ్యంత్రి దృషికి తీసుకవెళ్ళినట్లు ఆయన తెలిపారు.

## ప్రశాంతంగా 'పది' పరీక్షలు



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మార్చి 18)ః తాండూరు మండల పరిధిలో ప్రభుత్వ పాఠశాల హైస్కూల్లో కరణ్ కోట్, మల్కాపూర్ సెంటర్లలో పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలంలో రెండు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. తొలి రోజు తెలుగు పేపర్‌కు అందరూ విద్యార్థులు హాజరైనట్లు మండల విద్యాధికారి వెంకటయ్య గౌడ్ తెలిపారు. పోలీసు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అన్ని ఏర్పాట్లు చేశారు.

# రంజాన్ ఉపవాస దీక్షలో ఖర్జూరకే మొదటి ప్రాధాన్యం





జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్18): రంజాన్ మాసంలో మొదటి ప్రాధాన్యత ఖర్జూర పండ్లది.ముస్లింలు ఉపవాసం ఉండి సాయంత్రం దీక్ష విరమణ చేసేటప్పుడు మొదట తినేది ఖర్జూర తర్వాత ఇతర ఫలాలు తీసుకుని నీరుతాగి ఉపవాస దీక్షను విరమిస్తారు. మహ్మద్ ప్రవక్త కూడా ఉపవాస దీక్షలో మొదటి ప్రాధాన్యం ఖర్జూరకే ఇచ్చేవారు. మహ్మద్ ప్రవక్త ఎక్కు నగా స్వర్గలోకం నుంచి వచ్చిన అజ్వాఖర్జూర్, అజ్వాఖర్జూర్, బర్నీ ఖర్జూ థను తినేవారు. ముస్లింలు ఇంట్లో ఖర్జూర చెట్టును పెంచితే ఆ ఇల్లు సుఖశాంతులతో ఉంటుందిని చెప్పేవారు. దీంతో ముస్లింలు ఎక్కువగా ఖర్జూరలతోనే స దీక్ష విరమి స్తారు. గత సంవత్సరం రంజాన్ నెలలో 250 లారీల ఖర్జూరాలు అమ్ముడయ్యాయి.ఈ సంవత్సరం ఇప్పటికే హైదరాబాద్ కు వంద లారీల ఖర్జూరాలు వచ్చాయాని ఖర్జూరాల వ్యాపా రి మొహమ్మద్ మునవర్ హుస్సేన్ తెలిపారు.పాత బస్తి షమ టాకీస్ వద్ద గల తమ షాప్ అల్ మునవర్ డెట్స్ అండ్ డ్రై ఫ్రూట్స్ లో సంవత్సరం పొడవున వ ఇరాన్, ఇరాక్,ఫలస్తి న్, ఆఫఘానిస్తాన్ సౌదీ అరబియా, మదీనా, అలాజీరియా, ఇరాక్, జోర్డన్, మంచి దిగుమతి చేసు కుంటారు ఖర్జూర పండ్లలో, ఎన్నో రకాలు ఉన్నాయి. జవాది, సియా, జరత్, అంబార్, అజ్వా, బర్ని, ఖర్జ్మూరాల ధర చాలా ఎక్కువగా ఉంటుంది. జవాది, సియా, జరన్, అంబార్ ఖర్జూరలు రూ.18 వందంల నుంచి రూ.2500 వరకు ఉంటాయి. పహద్, మరియం, మదిన, ఫనల్ ఖర్జూ ర్, అంబర్, మబరువు, రాతిక, జన్నాత్, జయినబ్, బేధాన,రూ.100 నుంచి నిరూ.1600 వరకు ఉంటాయి. ::వంద గ్రాముల్లో పోషక విలువలు::భోజ్య భాగం 86శాతం, తేమ 15.3 గ్రాములు, కొవ్వు 0.4 గ్రాములు, ప్రొటీన్ 2.5 గ్రాములు, పిండిప దార్థాలు 75,8 గ్రాములు, పీచుపదార్థాలు 3.3 గ్రాములు, కాల్షియం 120 మిల్లీ గ్రాములు, ఫాస్పరస్ 50మిల్లి గ్రాములు, ఇనుము 7.3 మిల్లి గ్రాములు, విటమిన్–సి మిల్లి గ్రాములు, థయామిన్ 10 1 మిల్లి గ్రాములు, లైట్ మిన్ విట మిల్లీ త మిలి నయాసిన్ 1.3 మిల్లి గ్రాములు, విటమిన్- ఎ 44 మిల్లి గ్రాములుఉంటాయి యని ప్రముఖ యూనని వైద్యుడు టౌహీద్ తెలిపారు,ఖర్జూరతో లాభాలు...ఆకలిదప్పులను హరించి శరీరానికి సత్వరం శక్తిని సమకూర్చే సుగుణాలు ఉన్న అద్భుత ఆహార ఔషధంగా ఖర్జూరపండుకు ప్రత్యేక స్థానం ఉంది. ప్రధానంగా ఉపవా సదీక్షల్లో ఉండేవారు ఈ పండ్లను తింటుంటారు. ప్రస్తుతం రంజాన్ ఉపవాస దీక్షల నేపథ్యంలో ఈ ఖర్జూర పండ్లు విరివిరిగా మార్కెట్లలో దొరుకుతాయి.ఈ ఖర్జూరాలు పసి పాపలు, గర్భిణులు, వృద్ధులు అందరికీ ఆరోగ్య దాయకమే ఇ నుము, కాల్షియం, పోటాషియం, విటమిన్లు,చక్కర మూలాలు పుష్కళంగా ఉంటాయి,పీచు పదార్థాల శాతం కూడా అదికమే.సత్వరశక్తి లభించ డంతోపాటు శారీరక వ్యవస్థలోని లోపాలను సరిచేసేం దుకు సహకరిస్తుంది. ప్రధానంగా గర్భిణులకు రోజూ నాలుగు ఖర్జూరాలను ఇతర వళ్లతోపాటు ఉదయాన్నే ఇలా హారంతో ఇస్తే మంచి శక్తితో పాటు విటమిన్లు లభ్యమవు తాయి.అధికవిరోచనాలు అయినప్పుడు నాలుగుపండ్లు ఉడకబెట్టి రసం తీసి మేకపాలు,లేదా ఆవుపాలతో తీసు కుంటే వెంటనే ఫలితం కనిపిస్తుంది.నిరంతరం ప్రయా! ణాలు సాగించేవారు తరమగా ఈ పండ్లను తింటే మంచిది. ఖర్జూరపండును బాదంపప్పుతో కలిపి తీసు క వల్ల తలెత్తే నొప్పులు త్వరగా తగ్గి చురుగ్గా ఉండగలుగుతారు.ఈ ఖర్జూరాలను అధికంగా తీసుకుంటే అజీర్ణంతోపాటు పైత్యం వచ్చే ప్రమాదం ఉంది.. చక్కెర వ్యాధిగ్రస్తులు, స్థూలకాయులు డాక్టర్ సలహాల తర్వాతే ఖర్జూరాలను వాడాలి ఉపవాస దీక్షలు వదిలే సమయంలో ప్రథమంగా ఖర్జూరాలను తినడం అనవాయితీ.

## పద్మశాలి కార్పోరేషన్ ఏర్పాటును స్వాగతిస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు, పద్మశాలి సంఘం నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 18) : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొదటి సారిగా పద్మశాలి కార్పోరేషన్ ఏర్పాటు చేయడం ఆహ్వానించదగ్గ విషయమని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు అంకం శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా వారు కలిసి మంత్రిని సన్మానించారు. ఈ సందర్భంగా అంకం శ్రీనివాస్ మాట్లాడుతూ.. పద్మశాలి కార్పోరేషన్ ఏర్పాటుకు సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు పద్మశాలి కులస్థుల తరపున ధన్యవాదాలు తెలిపామన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని సామాజిక వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వీవర్ సెల్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మస్న రవి, పద్మశాలి కులస్థులు తదితరులు పాల్గొన్నారు.

## బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 18) : కాంగ్రెస్ పార్టీలో తాను నిరంతరం ప్రజల పక్షాన పోరాడినందుకు తనను గుర్తించిన అధిష్టానం తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ కో ఆపరేటివ్ చైర్మెన్ పదవిని ఇవ్వడం సంతోషంగా ఉందని బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ కో ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మెన్‌గా ఆయనను నియమించడంతో రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కిషన్, నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షులు అశోక్ యాదవ్ పార్టీ నాయకులతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు డి.శ్రీధర్‌బాబు, ఫాహీం ఖురేషీలు తనకు ఈ అవకాశం కల్పించి తనకు మరింత బాధ్యతను పెంచారన్నారు. తనకు కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు నవీన్‌కుమార్, దొడ్డు కిరణ్, కిరణ్, దుర్గేష్ యాదవ్, మైలారం శ్రీనివాస్, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు డి.ప్రణయ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బొర్రా జ్ఞానేశ్వర్‌కు శుభాకాంక్షలు తెలిపిన దుడ్డు ప్రణయ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 18) : ప్రజా జీవితంలో తెలంగాణ డెయిరీ డెవలప్‌మెంట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ మరిన్ని మైలురాళ్లు అధిగమించాలని ఎన్ఎస్‌యూఐ రాజేంద్రనగర్ నియోజకవర్గం అధ్యక్షుడు దుడ్డు ప్రణయ్ అన్నారు. తెలంగాణ డెయిరీ డెవలప్‌మెంట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టడంతో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దుడ్డు ప్రణయ్ మాట్లాడుతూ.. బొర్రా జ్ఞానేశ్వర్ నిరంతరం ప్రజా జీవితంలో ఉంటూ వారి సమస్యలపై పోరాడటమే కాకుండా కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సైతం ఎంతో చురుగ్గా పని చేశారన్నారు. ఆయన పని తీరును గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనకు బాధ్యతలు అప్పగించిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో శ్రమించిన నాయకులకు పార్టీ అండగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భోగాల శ్రీకాంత్, ఉదయ్, పొన్న సాయి, రంజిత్, నిఖిల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ ఫైనాన్స్ మౌలిక సదుపాయాల సంస్థ చైర్మెన్‌గా చల్లా నర్సింహ్మారెడ్డిని నియమించడంతో శుభాకాంక్షలు తెలిపిన పి.కిషన్



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 18) : అర్బన్ ఫైనాన్స్ మౌలిక సదుపాయాల సంస్థ చైర్మెన్‌గా నూతనంగా ఎన్నికైన చల్లా నర్సింహ్మారెడ్డి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పెద్దపులి కిషన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పెద్దపులి కిషన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అహర్నిశలు శ్రమించిన నాయకులను పార్టీ అధిష్టానం గుర్తించిన కార్పోరేషన్లకు చైర్మెన్‌లుగా నియమించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కోవలోనే చల్లా నర్సింహ్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అహర్నిశలు శ్రమించారని గుర్తు చేశారు. ఆయన కష్టానికి ఫలితంగా అధిష్టానం చైర్మెన్‌గా నియమించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖానాపూర్ మాజీ సర్పంచ్ గండయ్య, నాయకులు ఆర్.స్వామి దాస్, యాదయ్య, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరిక్ష కేంద్రాలను తనిఖీ చేసిన ఎంపీడివో శైలజ




మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి 18): మహేశ్వరం మండల కేంద్రంలో జరుగుతన్న పదవ తరగతి పరీక్ష కేంద్రాలను మహేశ్వరం ఎంపీడివో పి శైలాజ జడ్పీహెచ్ఎస్ బాలుర సెంటను పోమవారం తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి వజ్రలింగం తదితరులు పాల్గొన్నారు.

## బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 18) : తెలంగాణ రాష్ట్ర డైరీ అభివృద్ధి సంస్థ చైర్మెన్‌గా నియమితులైన జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సింగ్‌రావు ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మణ్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో విష్ణు, సంతోష్ ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్, కుమార్ యాదవ్, పి.ఇంద్రారెడ్డి, సుధాకర్, సోషల్ మీడియా రమణారెడ్డి, సుదర్శన్ ముదిరాజ్, వంశీ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

## వీడియో కాన్ఫరెన్స్ ద్వారా

# శాస్త్రవేత్తలు ఇచ్చే సూచనలు రైతులు పాటించాలి

**● జిల్లాలో 4 రైతు వేదికల ద్వారా వీడియో కాన్ఫరెన్స్ సేవలు ● వికారాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (మార్చి18) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వీడియో కాన్ఫరెన్స్ సిస్టం ద్వారా రైతులకు రైతు వేదికల నుండి శాస్త్రవేత్తలు ఇచ్చే సూచనలు, సలహాలను విని వారి సమస్యలను నివృత్తి చేసుకొనుట కొరకు నియోజకవర్గానికి ఒకటి చొప్పున వికారాబాద్ జిల్లాలో 4 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ సిస్టం ఏర్పాటు చేస్తామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్ తెలిపారు. కొడంగల్ నియోజకవర్గం, బొంరాస్‌పేట రైతు వేదికలో, తాండూర్ నియోజకవర్గంలోనికి యాలాల్ రైతు వేదికలలో, వికారాబాద్ నియోజకవర్గానికి మోమిన్ పేట రైతు వేదికలో, పరిగి నియోజకవర్గానికి గాను పూడూరు రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ సిస్టంలు ఏర్పాటు చేయబడినవని తెలిపారు. ప్రతి మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా ఉదయం 10 నుండి 11:30 వరకు నేరుగా వీక్షించే అవకాశం కల్పించినట్లు చెప్పారు. 19వ తేదీ ఉదయం 10 గంటలకు రైతు నేస్తం కార్యక్రమం ప్రారంభమవుతుందని చెప్పారు. ఈ వారం వరిలో ప్రస్తుతం పాటించవలసిన మెలుకువ పై డాక్టర్ బి. శ్రీనివాస్ జగిత్యాల నుండి సూచనలను రైతులకు అందజేస్తారని తదుపరి ఆయిల్ ఫామ్ సాగులో తీసుకోవలసిన మెళకువలు గురించి డాక్టర్ రాజశేఖర్ శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం డిఎస్ రైతులకు సూచనలు, సలహాలు ఇస్తారని తెలిపారు. వేసవిలో సాగు చేసే కూరగాయలు వాటిపై వాడే పురుగుల మందులు అవశేషాల గురించి రైతులకు వివరిస్తారు. ఈ కార్యక్రమము డాక్టర్ కె. కవిత రైతుల సందేహాలకు సమాధానం ఇస్తారని తెలిపారు. రైతు నేస్తం కార్యక్రమంలో వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ బి గోపి పాల్గొంటారని అన్నారు. రైతులు తమ తమ రైతు వేదిక ల నుండి ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా కోరారు.

## మాజీ ఎమ్మెల్యేకు సముచిత స్థానం కల్పించడం హర్షనీయం



**రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు**

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 18): కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, అపార రాజకీయ అనుభవం కలిగిన సీనియర్ నాయకులు ఆర్.గురునాథ్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పించడం హర్షనీయమని యువ నాయకుడు టి.సాయిలు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డికి తెలంగాణ రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్‌గా నియమించడంతో సోమవారం సర్పంచ్‌ల సంఘం మాజీ మండల అధ్యక్షుడు ఆర్.రమేశ్‌రెడ్డి, నాయకులు చిన్న, రాజునాయక్‌లతో కలిసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## పరశురాం చావుకు కారణమైన అన్న వదినలను రిమాండ్‌కు తరలింపు

### ఎస్ఐ విఠల్ రెడ్డి వెల్లడి

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మార్చి 18): కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిరిగిరి పేట్ గ్రామంలో అనుమానాస్పద స్థితిలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన తెలిసిన విషయమే. మృతుడి చనిపోవడానికి కారణమైన అన్న వదినలను విచారించగా విచారణలో వారి ప్రమేయం ఉన్నట్లు నిర్ధారణ కావడంతో సోమవారం వారిని తాండూర్ కోర్టులో హాజరుపరచి పాండును పరిగి జైలుకు నాగమ్మను చంచల్ కూడా జైలుకు తరలించినట్లు ఎస్సై విఠల్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్‌లో వాహనాల తనిఖీ చేసిన కరణ్ కోట్ ఎస్ఐ విఠల్ రెడ్డి



**వాహనాలను తనిఖీ చేస్తున్న దృశ్యం.**

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మార్చి 18): సంయుక్త అంతరాష్ట్ర కర్ణాటక తెలంగాణ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతంలోని కొత్తలాపూర్ చెక్ పోస్ట్ రానున్న ఎన్నికల నేపథ్యంలో తాండూర్ మండలం కొత్తలాపూర్ వద్ద చెక్ పోస్టు సోమవారం కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహనాలను ఆపి వాటిలో ఉన్న వస్తువులను, అక్రమ మద్యం, వివిధ రకాల నిషేధ వస్తువులను ఉన్నాయని పరిశీలించి వ్యక్తుల దగ్గర 50 వేల రూపాయల కంటే ఎక్కువ ఉంటే స్వాధీనం చేసుకొని కలెక్టర్ గారి కార్యాలయానికి పంపించ డం జరుగుతుందని పేర్కొన్నారు ముఖ్యంగా పార్లమెంట్ ఎలక్షన్ పోడు అమల్లో ఉన్న సందర్భంగా ఒక వ్యక్తి దగ్గర 50 వేలకు మించి రూపాయలు ఉంటే వాటికి సరి అయిన పత్రాలను వారితో పాటు తీసుకొని వెళ్లాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు



**పరీక్ష కేంద్రంలో విద్యార్థులను తనిఖీ చేస్తున్న ఉపాధ్యాయులు.**

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 18):ఉమ్మడి కుల్కచర్ల మండల వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఉమ్మడి కుల్కచర్ల మండలంలో ఆరు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. తొలి రోజు తెలుగు పేపర్‌కు 1078 మందికి గాను 1075 మంది విద్యార్థులు హాజరైనట్లు మండల విద్యాధికారి హాబిబ్ అహ్మద్ తెలిపారు. అధికారులు ఎప్పటికప్పుడు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేస్తూ పకడ్బందిగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

### జిల్లాలో ఏడు ఇంటర్ స్టేట్ బార్డర్

# చెక్ పోస్టుల ఏర్పాట్లు

**● ఒక వ్యక్తి దగ్గర 50వేల కంటే ఎక్కువ నగదు ఉండరాదు**

**● ఎస్పీ ఎన్.కోటిరెడ్డి వెల్లడి**




**తాండూరు మండలం కొత్లపూర్ దగ్గర ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద ఎస్ఐ విఠల్ రెడ్డి,సిబ్బంది.**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి18):

జిల్లాలో లోక్ సభ ఎన్నికల దృష్ట్యా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడంలో భాగంగా జిల్లా కు ఇతర రాష్ట్రాలతో సరిహద్దు కల్గిన ప్రాంతాలలో ఏడు ఇంటర్ స్టేట్ బార్డర్ చెక్ పోస్ట్‌లు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని చంద్రకల్, కస్తూర్ పల్లి, మైల్వార్, ఇందర్చేడ్, నవాంగ్గీ, కొత్లాపూర్, బోపునారం ప్రాంతాలలో మొత్తం 7 చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అన్ని చెక్ పోస్ట్‌లలో నిరంతరం వాహనాల తనిఖీలు, సిసి టివిల ఆధ్వర్యంలో చేస్తున్నారని అన్నారు.50,000 రూపాయల కన్నా ఎక్కువ నగదు కలిగి ఉంటే దానికి సంబందించిన రశీదులు కల్గి ఉండాలని లేనిచో డబ్బులు సీజ్ చేసి సంబంధిత అధికారులకు అప్పగించడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. గిఫ్ట్ వస్తువులు, పరికరాలు, బంగారం, వెండి మొదలగు వస్తువులు తరలించే సమయంలో ఖచ్చితంగా వాటికి సంబంధించిన రశీదులు తమ వెంట పెట్టుకోవాలని, లోక్ సభ ఎన్నికలలో ఎలాంటి అవంఛానీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

## ప్రతివ్యక్తి దైవచింతనను అలవర్చుకోవాలి

### సభాపతి జి.ప్రసాద్‌కుమార్



**గుడినిర్మాణం కొసం శంస్తాపన చేస్తున్న ప్రసాద్‌కుమార్**

మర్పల్లి మేజర్‌న్యూస్ (మార్చి18)ఆయురారోగ్యాలు,జీవితం సుఖమైయమవ్వాలంటే ప్రతి వ్యక్తి దైవచింతన కల్గి ఉండాలనీ మన పూర్వికులు,రషులు దైవచింతన వలనే ఆయురారోగ్యాలు కల్గి ఉండేవారనీ వికారాబాద్ ఎమ్మెల్యే అసెంబ్లీ స్పీకర్ జి.ప్రసాద్‌కుమార్ అన్నారు.మర్పల్లి మండలంలోని కొంశట్‌పల్లి గ్రామంలో బీరప్ప జాతర ఉత్సవంలో ఆయన సోమవారము పాల్గోన్నారు.దైవ చింతన వలన మని జీవితంలో టెన్షన్ తగ్గి ప్రశాంతతకలుగుతుందనీఅన్నారు. మనపూర్వికులు, రుషులు వందకు పైగా ఏలాంటి అనారోగ్యాలకు గురి కాకుండా జీవించారంటే దైవచింతనేన ముఖ్యమనీ వారన్నారు.నేటి ఆధునిక సమాజంలో బీజీ జీవితానికిఅలవాటై కనీసం గుడి,గోపురాలను సైతం మరుస్తూన్నారనీ జీవితంలో కొంత సమయాన్ని దైవచింతకు వదిలి వేసి అందరుఆరోగ్యంగా ఉండాలనీ ప్రసాద్‌కుమార్ పేర్కోన్నాడు ఈకార్యక్రమంలో ఆయన వెంట రఫీ,శేఖర్,గూడెపు రాములు,బూచన్‌పల్లి చంద్రన్నయస్.రఘుపతిరెడ్డి గ్రామస్తులు పాల్గోన్నరు.

## ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు



బషీరాబాద్ మేజర్ న్యూస్ (మార్చ్ 18): బషీరాబాద్ మండల కేంద్రంలో జరిగిన పదో తరగతి పరీక్షలు సోమవారం నాడు ప్రశాంతంగా జరిగాయి. పరీక్షల కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంది మొదటి పరీక్ష లో విద్యార్థులు బాయ్స్ హై స్కూల్ బషీరాబాద్ నందు 170 విద్యార్థులలో 168 విద్యార్థులు హాజరవ్వగా ఇద్దరు గైర్హాజరైనారు. మోడల్ పాఠశాలలో 180 మందికి ఐదుగురు హాజరు కాలేదు. బాలిక ఉన్నంత పాఠశాలలో 158 మందికి 158 విద్యార్థులు హాజరయ్యారు.

## ఎన్నికలవేళ చెక్ పోస్టులు ఏర్పాటు




బషీరాబాద్ మేజర్ న్యూస్ (మార్చ్ 18): బషీరాబాద్ మండలంలో రెండు చెక్పోస్టుల ఏర్పాటు చేశామని ఎస్ఐ రమేష్ తెలిపారు. కోడ్ నియమవళిని తప్పని సరిగా పాటించాల్సిందే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని రాజకీయ పార్టీలు, పార్టీల నాయకులు ఉద్యోగులు తప్పనిసరిగా ఎన్నికల నియమాలుని పాటించాలని ఎస్ఐ రమేష్ తెలిపారు. ప్రస్తుత ఎన్నికల ఉన్నందున బషీరాబాద్, మైల్వార్‌లో రెండు చెక్పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. అందరూ ఎన్నికలు జరిగే వరకు సహకరించాలన్నారు 50వేల కంటే ఎక్కువ మొత్తం డబ్బు తీసుకెళ్తే ఆధారా లు ఉండాలని అన్నారు. పెళ్లిళ్లకు, శుభకార్యాలకు, భు కొనుగోలు లావాదేవీలకు, పత్రాలు తప్పనిసరి అని అన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం



బషీరాబాద్ మేజర్ న్యూస్ (మార్చ్ 18): బషీరాబాద్ మండల పరిధిలోని నవన్గి గ్రామంలో మాజీ వార్డ్ మెంబెర్ హనుమంతు తండ్రి మేకల మొగలప్ప అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. ఈ విషయంగ్రామ పెద్దలు వీరన్న, కొండ రెడ్డి, నరేష్ ద్వారా తెలుసుకున్న తాండూర్ మాజీ ఎమ్మెల్యే యం నారాయణ రావు మహరాజ్, అంతక్రియలకు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పవన్ ఠాకూర్, రమేష్ ,శేఖర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# లోక్ సభ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

- అందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి
- మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 18)ః లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి గౌతం పోట్రూ కోరారు.మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని కలెక్టర్ సమావేశపు మందిరంలో సోమవారం సాధారణ లోకసభ ఎన్నికల నిర్వహణపై జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి ఆయన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... భారత ఎన్నికల కమిషన్ లోకసభ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసిందని, ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఏప్రిల్ 18న, వస్తుందని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26న, నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, మే 13న, పోలింగ్, జూన్ 4న, కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. ఎన్నికల కమిషన్ సాధారణ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన శనివారం నాటి నుండే జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందన్నారు. మతం, కులం, ప్రాంతంపై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడటం, తప్పుడు ప్రచారాలు చేయడంపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుం దని కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీలకు, నాయకులకు సమావేశాలు నిర్వహించు కునేందుకు సింగిల్ విండో సిస్టం సువిధ యాప్ ద్వారా అనుమతులు అందిస్తామని, ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని, రాత్రి 10 గంటల నుంచి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతం పోట్రూ

ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలులేదని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందు కు జిల్లాలో ఎం.సి.సి., సర్వేలెన్స్ బృందాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను, వీడియో సర్వేలెన్సు బృందాలను, ఎం.సీ.ఎం.సీ. కమిటీ, వ్యయ పర్యవేక్షణ, తదితర కమిటీలను ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పై ఫిర్యాదులను ప్రజలు 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సి–విజల్ యాప్ ద్వారా చేయవచ్చని అన్నారు. నూతన జిల్లా కలెక్టరేట్లో ఫిర్యాదులు స్వీకరించేందుకు 24 గంటల కాల్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు, సి –విజల్ యాప్ లో లైవ్ వీడియో అప్ లోడ్ చేసిన 100 నిమిషాల గడువులోపు అధికారులు క్షేత్రస్థాయిలో చేరుకొని ఫిర్యాదు పై చర్యలు తీసుకుంటారని అన్నారు.

రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగులు,ఫోటోల ను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్, పెట్రోల్ బంక్ మొదలైన పబ్లిక్ స్థలాల్లో 48 గంటల వ్యవధిలో, అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో పూర్తి స్థాయిలో తొలగిస్తామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంగిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు తీసుకు నే అవకాశం ఉంటుందని, వీటిని పరిగణలోకి తీసుకొని సజావుగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో డిఆర్ఓ హరిప్రియ, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాజేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వై ఎస్ గౌడ్, బి జె పి మండల్ అధ్యక్షులు యాదగిరి, టి డిపి జిల్లా ప్రెసిడెంట్ అశోక్ కుమార్ గౌడ్, జనరల్ సెక్రటరీ అంతగాళ్ల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన వారి ఆశయ సాధనకు

## ఉద్యమకారుల ఫోరం నిరంతరం పోరాడుతుంది

- ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి.



తుర్కయంజాలు, మేజర్ న్యూస్ (మార్చి 18): తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన వారి ఆశయ సాధనకు, ఉద్యమకారుల అభివృఎద్ధికి ఉద్యమకారుల ఫోరం నిరంతరం పోరాడుతుందని ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు సోమవారం కొంతం యాదిరెడ్డి ఆధ్వర్యంలో కోహెడలోని జిల్లా కార్యాలయంలో వివిధ కమిటీల నియామకాలను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు దుగ్గాని శ్యామల, రాష్ట్ర ఉపాధ్యక్షులు జెనిగె విష్ణువర్ధన్, రాష్ట్ర కన్వీనర్ కందాల బల్ దేవ్ రెడ్డి, రాష్ట్ర దక్షిణ తెలంగాణ కన్వీనర్ గుర్జని వెంకటేశం గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అనంతరం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా గుండె రవీందర్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలుగా తన్నీరు కళావూర్ణ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కో–కన్వీనర్గా బంగారి నర్సింగ్ రావు, మంచాల మండలం ఉద్యమకారుల పోరం అధ్యక్షులుగా గజ్జి ఐల్లయ్య యాదవ్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ మహిళా అధ్యక్షురాలుగా ఆమనగంటి రాధ తదితరులకు నియామక పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కారింగుల నరేందర్ గౌడ్, రాష్ట్ర సెక్రెటరీ పల్లె నర్సింహా గౌడ్, సీనియర్ ఉద్యమకారులు నౌస్ ఇందిర, ఎలిగపెల్లి కృష్ణ, ఎసూరి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ క్రికెట్ అకాడమీ శిక్షణకు ఎంపికైన కావ్యశ్రీ



మేడిపల్లి, మేజర్ న్యూస్ (మార్చి 18)ః జాతీయ క్రికెట్ అకాడమీ శిక్షణకు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, మేడిపల్లి మండల పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని 3 వ డివిజన్ పరిధిలోని సాయి ఐశ్వర్య కాలనికి చెందిన గుగులోతు కావ్యశ్రీ ఎంపికయ్యింది. చిన్న నాటి నుంచే క్రికెట్ పట్ల ఆసక్తి కనబరిచే కావ్యశ్రీ ఇప్పటి వరకు పలు టోర్నమెంట్లలో తన ప్రతిభాపాటాలు ప్రదర్శించింది. గుగులోతు శ్రీనివాస్ నాయక్, తల్లి సుజాతల కూతురైన కావ్యశ్రీ క్రికెట్పై చిన్నతనం నుంచే ఆసక్తి కనబర్చడం కోచ్ మల్లేష్ వద్ద శిక్షణనిప్పించారు. ఆమె ఇప్పటి వరకు అండర్–15 బాలికల హైదరాబాద్ క్రికెట్ జట్టుకు కెప్టెన్గా వ్యవహరించడంతో పాటు అండర్–16 జట్టులోనూ, తన ఆట తీరుతో సీనియర్ మహిళల జట్టులోనూ అరుదైన అవకాశాన్ని సంపాందించుకుని రెండవ అత్యధిక స్కోరర్గా రికార్డ్ సొంతం చేసుకుంది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్లో తనదైన గుర్తింపును పొందిన కావ్యశ్రీ పర్వతాపూర్ సాయిఐశ్వర్య కాలనీలో స్థానిక ఒమెగా జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతోంది. అత్యున్నత తన ఆట తీరుతో బీసీసీఐకి చెందిన జాతీయ



క్రికెట్ అకాడమీలో శిక్షణ పొందేందుకు ఎంపికయ్యింది. జాతీయ క్రికెట్ట్ అకాడమీలో శిక్షణకు ఎంపిక కావడం పట్ల కావ్యశ్రీతో పాటు ఆమె తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో క్రికెట్లో మరింతగా రాణించి అంతర్జాతీయ మహిళల క్రికెట్ టీంలో చోటు సంపాదిస్తుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు.

# శాంతినగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్

## నూతన కార్యవర్గ కమిటీ ఎన్నిక



శాంతినగర్ కాలనీ నూతన కమిటీ

గండిపేట్, మేజర్న్యూస్ (మార్చి 18) : శాంతినగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ కమిటీ ఎన్నిక ఆదివారం నిర్వహించినట్లు నూతన కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నూతన కమిటీలో అధ్యక్షుడు నాగేష్, ప్రధాన కార్యదర్శి విగ్నేష్ గౌడ్, కోశాధికారి కోటేశ్వర్రెడ్డి ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సమావేశానికి దాదాపుగా 90 శాతం మంది సభ్యులు హాజరై తమ అభిప్రాయాలను వెల్లడించారు. అభివృద్ధి అనేది నిరంతరం ప్రక్రియ పదవిలో ఎవరు ఉన్నా లేకపోయినా సభ్యులందరి ఏకాభిప్రాయంతో అభివృద్ధి పనులు నిరాటంకంగా జరుగుతూనే ఉంటాయన్నారు. అందుకే సభ్యులందరి ఆమోదంతో నూతన కార్యవర్గాన్ని ఆహ్లాద వాతావరణంలో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు వివరించారు.

# ఘనంగా దేవేందర్గౌడ్ జన్మదిన వేడుకలు



తూళ్ల దేవేందర్గౌడ్ను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

మహేశ్వరం,మేజర్న్యూస్(మార్చి 18): మాజీ హోం మంత్రి ,మాజీ రాజ్యసభ సభ్యులు టి దేవేందర్ గౌడ్ 71 జన్మదిన వేడుకలు తుక్కుగూడ మున్సిపాలిటీ శ్రీనగర్ నివాసంలో ఘనంగా నిర్వహించార. ఈ కార్యక్రమానికి పలు నాయకులు కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, ప్రజలు వచ్చి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. జోగులాంబ గద్వాల ఆలయము,కీసరగుట్ట ఆలయం, మహేశ్వరం శివగంగా ఆలయం మరియు శ్రీనగర్ గ్రామం నుండి బ్రాహ్మణులు అయ్యగారులు వచ్చి ఆశీర్వచనం ఇవ్వడం జరిగింది. అలాగే చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మల్కాజిగిరి బిజెపి ఎంపి అభ్యర్థి ఈటేల రాజేందర్ మాజీ శాసనసభ్యులు చాలా సురేష్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహ రెడ్డి, పన్నలా హరీష్ రెడ్డి, మేడ్చల్ అధ్యక్షులు విక్రమ్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్, మహేశ్వరం కన్వీనర్ దేవేందర్ రెడ్డి,పాపయ్య గౌడ్, అంజయ్య గౌడ్, శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మధు యాష్కీ గౌడ్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు వేణుగోపాల్ చారి,స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలు వెలదిగా వచ్చి వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయేంద్ర గౌడ్ ,వినేయెందర్ గౌడ్ ,వీరేందర్గౌడ్ కుటుంబ సభ్యులు సిబ్బంది పాల్గొన్నరు.



చిన్నారుల మధ్య జన్మదిన వేడుకలు జరుకుంటున్న దేవేందర్గౌడ్

# బీజేపీలో చేరిన యాలాల ఎంపీపీ బాలేశ్వర్గుప్తా



బీజేపీలో చేరిన యాలాల ఎంపిపి బాలేశ్వర్ గుప్తా.

యాలాల,మేజర్ న్యూస్(మార్చ్ 18)ఃయాలాల ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా సోమవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు.ఈ సందర్బంగా ఎంపిపి బాలేశ్వర్గుప్తాకు కిషన్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఆయనతోపాటు సుమారు మండలానికి చెందిన 50 మంది వివిధ పార్టీల నాయకులు బిజెపి పార్టీలో చేరారు.గతంలో కూడా బాలేశ్వర్ గుప్తా బీజేపీ పార్టీ నుంచి కాంగ్రెస్ లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీపీ పదవి పొందిన తర్వాత బిఆర్ఎస్ పార్టీలో చేరారు.మళ్లీ తిరిగి తన సొంత గూటికి బిజెపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,జిల్లా పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి,తదితరులున్నారు.

# సర్వే నెంబర్ ఒక దగ్గర.. భూమి అమ్మకం మరో దగ్గర



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చ్ 18) : లక్ష్మాపూర్‌లో గతంలో ఇచ్చిన ప్రభుత్వ అసైన్ పట్టా భూములు పాసుబుక్కులుగా మారుస్తున్న వైనం. మూడు చింతలపల్లి లక్ష్మాపూర్ గ్రామంలో జరుగుతున్న రియల్ టర్ల మాయాజాలంలో లక్ష్మాపూర్ .మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు దత్తత గ్రామం లో గత ప్రభుత్వం నిర్లక్ష్యము, అధికారుల వాటానో, రియల్ టర్ల మాయా జాలము తెలియదు కానీ.. పేదలకు ఇచ్చిన అసైన్ పట్టా భూములు ఇప్పుడు పాసుబుక్కులుగా మారి పక్క రిజిస్ట్రేషన్ అవుతున్న వైనం. అవి కూడా ప్రభుత్వ అధికారులు సమాధానం చెప్పలేని విధంగా లక్ష్మాపూర్ గ్రామం గతంలో సర్వే నిర్వహించారు. 73 సర్వేనెంబర్ భూమిలో పాస్పుబుక్కులు తయారుచేసి మరో స్థలం అందంగా తీర్చిదిద్ది విక్రయిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకుడు హరి మోహన్ రెడ్డి. వారికి మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి అండదండలతో జరుగుతున్నాయని గుసగుసలు వినిపిస్తున్నాయి. లక్ష్మాపూర్ స్థానికులు సైతం పట్టాలు వారికి వస్తే.. లక్ష్మాపూర్ వాసులకు అందరికీ రావాల్సిందే, లక్ష్మాపూర్ రైతులు కలెక్టరేట్ ను ఆశ్రమిస్తామని లక్ష్మాపూర్ రైతులు తెలుపుతున్నారు.మేడ్చల్ జిల్లా కలెక్టర్ లక్ష్మాపూర్ అసైన్ పట్టాలు పాసుబుక్కులుగా మారడానికి సహకరిస్తున్న అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్థానికులు తెలుపుతున్నారు. మూడు చింతలపల్లి తాసిల్దార్ వెంకట నరసింహరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. అసైన్ భూములు పట్టాలుగా మారవు. సర్వేనెంబర్ ప్రకారం వారికి పట్టా గతంలో కేటాయిస్తే అవి మాత్రమే జరుగుతాయని తెలిపారు.

16వ తేదీ: సూర్య పత్రికలో వచ్చిన వార్త.. మా భూములు పట్టా చేయిస్తామని నమ్మించి మోసం చేశాడు..వాటికి సర్వేనెంబర్ వేరు, విక్రయిస్తున్న భూమి మరో దగ్గర ఉండడం వాటిపైన సరియైన సర్వే నిర్వహించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# సమస్యలను పరిశీలించి పరిష్కార చర్యలను తీసుకుంటాం

### శామీర్‌పేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభలో ప్రత్యేకాధికారి విజయలక్ష్మీ



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి 18) : గ్రామసభలో ప్రజలు తెలిపిన సమస్యలను తాము బాధ్యతగా పరిశీలించి సాధ్యమైనంత త్వరలో పరిష్కార చర్యలను తీసుకుంటామని శామీర్‌పేట గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి విజయలక్ష్మి తెలిపారు. సోమవారం శామీర్‌పేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీపీ ఎల్లుబాయి, ప్రత్యేకాధికారి విజయలక్ష్మి ఆధ్వర్యంలో కార్యదర్శి మానిక గ్రామసభను నిర్వహించారు. ఈ సభకు పలువురు గ్రామ ప్రజలు, వివిధ పార్టీల నాయకులు విచ్చేసి పలు సమ్యలను వివరిస్తు వినతి పత్రాలను సమర్పించారు. అలాగే గ్రామంలో రోడ్లను, డ్రైనేజీలను నిర్మించాలని, శామీర్‌పేట చల్లా వద్ద రాజీవ్ రహదారిలో ప్రయాణికుల కోసం బస్సు షెల్టర్లను ఏర్పాటు చేసి సమస్యలను తొలగించుటకు బాధ్యతగా చర్యలను తీసుకోవాలని గ్రామ ప్రజలు ప్రత్యేకాధికారికి విన్నవించారు. గ్రామంలోని ప్రజలు తెలిపిన వివిధ సమస్యలను పరిష్కరించుటకై పంచాయ తీ ప్రత్యేకాధికారి విజయలక్ష్మితో చర్చించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి మౌనిక గ్రామసభలో వివరించారు. గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించుటకు చర్యలను తీసుకోవాలని ఎంపీటీసీ సాయిబాబ గ్రామ సభలో అదికారులకు తెలిపారు.

# ఘనంగా శ్రీమల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు

### స్వామి వారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు





శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి 18) :

శామీర్‌పేటలోని శ్రీమల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు, కళ్యాణోత్సవాన్ని సోమవారం యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా, అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ మల్లికార్జునస్వామి వారిని ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు, వివిధ పార్టీల నాయకులు భక్తి శ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలను చేసి తరించారు. అలాగే మధ్యహ్నం స్వామి వారి కళ్యాణం భక్తుల కోలాహలం మధ్య బ్రహ్మణుల మంత్రోశ్చరణలతో కన్నులపండువగా నిర్వహించారు. అనంతరం అగ్నిగుండా లు తొక్కి స్వామివారికి పూజలు జరి పారు. యాదవులు, భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో స్వామివారికి ఓడి బియ్యం పోసి పెద్ద ఎత్తువ బోవాలను ఆలయ చుట్టు ఊరేగించి సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. కాగా మద్యాహ్నం శామీర్‌పేట మాజీ సర్పంచ్ కిశోర్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టగా భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

అలాగే స్వామి వారిని మాజీ ఎమ్మెల్యేలు ఈటెల రాజేందర్, మలిపెద్ది సుధీర్ రెడ్డి, ఎంపిటీసీ సాయిబాబు, వివిధ పార్టీల నాయకులు టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, బిజెపి మేడ్చల్ జిల్లా రూరల్ అధ్యక్షుడు పటోళ్ల విక్రమ్ రెడ్డి,డిసిసి అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్, ఎనుగు సుధర్శన్ రెడ్డి, బుద్ధి శ్రీనివాస్,వైఎస్ గౌడ్, ముజీబుద్దీన్, అశోక్, వివిధ గ్రామల నాయకులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజలను నిర్వహిం చారు. అనంతరం వారిని యాదవ సంఘం నాయకులు అభినందిస్తు ఘనంగా సన్మానించారు.



# తూంకుంటలో చెరువు హద్దులను ఏర్పాటు చేసిన అధికారులు

### చెరువు, బఫర్ జోన్ స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి18) : తూంకుంట పరిధిలోని పెద్ద చెరువుకు చెందిన ఎఫ్టీఎల్, బఫర్ జోన్ ప్రాంతాన్ని సోమవారం అధికారులు పరిశీలించి సమగ్ర సర్వే జరిపి హద్దులను ఏర్పాటు చేశారు. డిప్యూటీ ఇరిగేషన్ శాఖకు చెందిన జిల్లా డిప్యూటీ ఇంజనీర్ సురేష్, ఏఈఈ ప్రశాంత్, తూంకుంట మున్సిపల్ కమీషనర్ వెంకటగోపాల్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కుమార్, మండల సర్వేయర్ యాదగిరి, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి కరుణాకర్, సిబ్బంది కలసి తూంకుంట పెద్దకట్ట గోపాల్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కుమార్, మండల సర్వేయర్ యాదగిరి, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి కరుణాకర్, సిబ్బంది కలసి తూంకుంట పెద్ద చెరువుకు ఎఫ్టీఎల్, బఫర్ జోన్లకు సర్వే జరిపి హద్దులను ఫిక్స్ చేసి రాళ్ళను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ డిప్యూటీ ఈఈ సురేష్, మున్సిపల్ కమీషనర్ వెంకటగోపాల్ లు మాట్లాడుతూ... చెరువుకు చెందిన ఎఫ్టీఎల్ గాని, బఫర్ జోన్ స్థలాలను గాని ఎవరైన, ఎంతటి వారైన అక్రమించిన, నిర్మాణాలు జరిపిన ఉపేక్షించేది లేదని, వారిపై క్రిమినల్ వేటు వేస్తామని హెచ్చరించారు..



# ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు

## : హాజరైన 1401 విద్యార్థులు

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి 18) : శామీర్‌పేట మండలంలో సోమవారం టెన్త్ పరీక్షలు ప్రారంభమవ్వగా 1401 మంది విద్యార్థులు హాజరై ప్రశాంతంగా పరీక్షలను రాశారు. శామీర్‌పేట మండలంలో విద్యాశాఖ ఏడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా మూడుచింతలపల్లి, శామీర్‌పేట మండలాలల నుంచి జడ్పీ ఉన్నత పాఠశాలలకు చెందిన 1400 మంది రెగ్యూలర్ టెన్త్ పరీక్షలను రాయాల్సి ఉండగా 1401 మంది విద్యార్థులు పరీక్ష కేంద్రాల్లోకి సమయంలోపు విచ్చేసి టెన్త్ పరీక్షలకు రాశారు. కాగా శామీర్‌పేట మండలంలో విద్యాశాఖ ఏడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా మూడుచింతలపల్లి, శామీర్‌పేటల మండలాలల నుంచి జడ్పీ ఉన్నత పాఠశాలలకు చెందిన 1405 మంది రెగ్యూలర్ టెన్త్ పరీక్షలను రాయాల్సి ఉండగా 1401 మంది విద్యార్థులు పరీక్ష కేంద్రాల్లోకి సమయంలోపు విచ్చేసి టెన్త్ పరీక్షలకు హాజరై ప్రశాంతంగా రాశారు. కాగా నలుగురు విద్యార్థులు మాత్రం టెన్త్ పరీక్షలకు గైర్హాజరైయ్యారు. విద్యార్థులు మాత్రం మొదటి రోజు ఎంతో ఉత్సాహంగా నిర్ణీత సమయంలో పరీక్షా కేంద్రాలకు వచ్చి టెన్త్ పరీక్షలను రాశారు.

## కీసర మండల

# జూనియర్ అసిస్టెంట్ రమేష్ సస్పెండ్

కీసర,మేజర్ న్యూస్ (మార్చి,18): మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాలోని, కీసర మండల తహశీల్దార్ కార్యాలయం లో కల్యాణ లక్ష్మి పథకంలో డబ్బులు అడిగిన విషయంపై, సీఎం రేవంత్ రెడ్డి ప్రెస్ మీట్ లో లేవనెత్తిన అంశంపై మేడ్చల్ – మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతం కీసర ఆర్డీవోతో ఎంక్వయిరీ చేపించారు. అందులో, జూనియర్ అసిస్టెంట్ ఎ.రమేష్ డబ్బులు డిమాండ్ చేయడం జరిగిందని విచారణలో నిర్ధారణ అయింది. దీనితో కలెక్టర్ గౌతం కీసర ఎమ్మార్వో కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ ఎ.రమేష్‌ను సస్పెండ్ చేశారు. ఎ.రమేష్ గతంలో కామారెడ్డిలో వీ.ఆర్.ఏగా పనిచేశారు. వీ.ఆర్.ఏ నుండి జూనియర్ అసిస్టెంట్‌గా కన్వర్ట్ చేసి కీసర ఎమ్మార్వో కార్యాలయానికి పోస్టింగ్ ఇచ్చారు.

# ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు

### చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి,18):ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు చేపట్టొద్దని గతంలో ఉన్న ఎమ్మార్వో వారిని హెచ్చరించింది. మూడు చింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలో ప్రభుత్వ అసైన్ భూముల్లో గుట్టు చప్పుడు కాకుండా నిర్మాణాలు చేపడుతున్నారు.. ప్రభుత్వ భూములను విక్రయిస్తున్న వారిపై, నిర్మాణాలు చేపడుతున్న వారిపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకుంటామని మూడు చింతలపల్లి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాఘవ సాగర్ తెలిపారు,కానీ చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి...

## బీజెవైఎం మండల అధ్యక్షుడిగా

# దగ్గుల శ్రీహరి గౌడ్ నియమాకం



నవాబ్‌పేట్,మేజర్ (మర్చి 18):భారతీయ జనతా పార్టీ యువమోర్చా మండల అధ్యక్షుడిగా దగ్గుల శ్రీహరిని నియమిస్తూ బీజెవైఎం జిల్లా అధ్యక్షుడు సాయి చరణ్ రెడ్డి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.దగ్గుల శ్రీహరి గౌడ్ గతంలో ఏబీవీపీ కళాశాల ప్రెసిడెంట్ గా మరియు నవాబుపేట మండల కన్వీనర్ గా, రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా పనిచేసి నిరంతరం విద్యార్థుల సమస్యలపై తనదైన శైలిలో అలుపెరుగని పోరాటం చేశారు.సోమవారం శ్రీహరి గౌడ్‌కు నియమాకపత్రాన్ని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు నరేందర్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా శ్రీహరి గౌడ్ మాట్లాడుతూ....తన పై నమ్మకంతో పదవిని అప్పగించిన బీజేపీ మండల అధ్యక్షుడు నరేందర్ రెడ్డి,జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు సాయి చరణ్ రెడ్డి,జిల్లా నాయకులకు, మండల నాయకులకు నాతోటి మిత్రులకు నాకు సహకరించినటువంటి ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు.

# ఎన్నికల ప్రచారం కోసం నిర్వహించే... సభలకు ముందే అనుమతి తీసుకోవాలి

## - రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించిన కలెక్టర్ శశాంక్



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 18) : ఎన్నికల ప్రచార సభలకు ముందస్తుగానే అనుమతి తీసుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ శశాంక సూచించారు. ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు, ఇతర కార్యక్రమాల కోసం ముందస్తుగానే దరఖాస్తు చేసుకుని అనుమతి పొందాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ శశాంక సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ శశాంక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం షెడ్యూల్ వెలువరించిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి తక్షణమే అమలులోకి వచ్చిందని, జూన్ 06 వ తేదీ వరకు ఇది అమలులో ఉంటుందని తెలిపారు. నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26 న నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. 85 ఏళ్ళు పైబడిన వృద్ధులు, దివ్యంగ ఓటర్లు ఇంటి నుండి ఓటు వేసే వెసులుబాటు ఉందని, ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన ఐదు రోజులలోపు, అంటే ఏప్రిల్ 22 వ తేదీ లోపు 12-డి ఫారం భర్తీ చేసి బీ.ఎల్.ఓలకు ఇవ్వాల్సి ఉంటుందని కలెక్టర్ సూచించారు. ఈ మేరకు ముందస్తుగానే వారికి బీఎల్ఓల ద్వారా 12-డీ ఫారంలు అందజేయబడతాయని తెలిపారు. పార్లమెంటు ఎన్నికలలో ఓటింగ్ శాతం పెరిగేలా రాజకీయ పార్టీల తరపున కృషి చేయాలని కోరారు. రాజకీయ పార్టీలకు, నాయకులకు, అభ్యర్థులకు ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు అందిస్తామని, అయితే కనీసం 48 గంటల ముందు సువిధ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని, రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలులేదని అన్నారు. మతం, కులం, ప్రాంతీయ అంశాలను ప్రస్తావిస్తూ విద్వేషాలు చెలరేగేలా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడటం, తప్పుడు ప్రచారాలు చేయడంపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాల్లో, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ప్రచారం నిర్వహించరాదని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లాలో ఎం.సి.సి, సర్వేలెన్స్ బృందాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను, వీడియో సర్వేలెన్సు బృందాలను, ఎం.సీ.ఎం.సీ కమిటీ, ఇతర కమిటీలను ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ఫిర్యాదులను 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సి-విజిల్ యాప్ ద్వారా చేయవచ్చని సూచించారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడినందున రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగులు,ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ పెట్రోల్ బంక్ తదితర పబ్లిక్ ప్లేస్ లలో 48 గంటల వ్యవధిలో, అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో పూర్తి స్థాయిలో తొలగించాలన్నారు. కాగా, జిల్లాలో కరపత్రాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు ముద్రించే సమయంలో ప్రింటింగ్ ప్రెస్ ఫోన్ నెంబర్, అదేవిధంగా ఎవరు ప్రింట్ చేయమన్నారు వారి ఫోన్ నెంబర్ తప్పనిసరిగా పేర్కొనాలని, ఈ అంశాన్నిఅన్ని ప్రింటింగ్ ప్రెస్ యజమానులు పాటించాల్సి ఉంటుందన్నారు. అలాగే ఎన్నికల ప్రచార ప్రకటనలు, కరపత్రాలలో ముద్రించే అంశాలు, ఇతర ప్రచార అంశాలకు సంబంధించి తప్పనిసరిగా ఎం.సీ.ఎం.సీ ద్వారా ముందస్తుగానే అనుమతి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంగిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, దీనిని పరిగణలోకి తీసుకొని సజావుగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన రేట్ చార్ట్ ప్రకారం ఎన్నికల వ్యయాన్ని లెక్కించడం జరుగుతుందన్నారు. గత శాసన సభ ఎన్నికలలో తమ సహకారం అందించిన విధంగానే ఈ పార్లమెంటు ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు తమ వంతు సహకారం అందించి పార్లమెంటు ఎన్నికలు విజయవంతం చేయాలని కోరారు. రాజేంద్రనగర్ లోని తహశీల్దారు కార్యాలయంలో పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి రిటర్నింగ్ అధికారి కార్యాలయం ఏర్పాటు చేసి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఫామ్ 6 ఏప్రిల్ 25 వరకు స్వీకరించబడతాయని తెలిపారు. జిల్లాలో 2 లక్షల 30 వేల ఎపిక్ కార్డులకు ఆర్డర్ చేయగా ఒక లక్ష తొంబై వేలు అందాయని, పోస్టల్ ద్వారా పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, నోడల్ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల కోసం గర్భిణీలు నిరీక్షణ



మహేశ్వరం,మేజర్‌న్యూస్( మార్చి 18): మహేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల కోసం గంటల తరబడి గర్భిణీ స్త్రీలకు నిరీక్షణ తప్పడం లేదని మండల బీజేవైం అధ్యక్షుడు శ్రావణ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని సిహెచ్‌సి (సామాజిక ఆరోగ్య కేంద్రం)ని గర్భిణీ స్త్రీలు వైద్యుల కోసం వెచ్చిచూశారు. ఈసందర్భంగా శ్రావణ్ మాట్లాడుతూ... 30 పడకల ఆసుపత్రిలో నాలుగురూ వైద్యులు ఉంటే వారికి సమయం పాలన లేదని, రోజుకు ఒక్కరూ డ్యూటి కుదుర్చుకోని ఆసుపత్రికి రావడం జరుగుతుందని , కాని రాత్రి సమయంలో వైద్యులు అందుబాటులో ఉండడంలేదని అన్నారు. ఆసుపత్రిలో సరైన సదుపాయాలు లేవని , వైద్య పరిక్షలు కూడ సరిగ్గా చేయడం లేదని తెలిపారు.

# ప్రమాదానికి గురైన సింగర్ మంగ్లీ కారు

## – కన్హశాంతివనంలో ఆధ్యాత్మిక మహోత్సవానికి హాజరై వెళ్తుండగా ఘటన

నందిగామ, మేజర్‌న్యూస్ (మార్చి 18) : ప్రముఖ సింగర్ మంగ్లీ కారు ప్రమాదానికి గురైంది. కారులో ప్రయాణిస్తున్న కారును డీసీఎం వాహనం ఢీ కొట్టింది. శంషాబాద్ తొండుపల్లి సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. గత రెండురోజులుగా కొనసాగుతున్న నందిగామ మండల పరిధిలోని కన్హా శాంతివనంలో జరుగుతున్న ఆధ్యాత్మిక మహోత్సవానికి మంగ్లీ హాజరైంది. తిరిగి అర్ధరాత్రి ఇంటికి వెళుతున్న సమయంలో హైదరాబాద్ – బెంగళూరు రహదారిపై తొండుపల్లి వంతెన వద్ద మంగ్లీ కారును డీసీఎం వాహనం వెనక నుంచి ఢీ కొట్టింది. కారులో మంగ్లీతో పాటు మేఘరాజ్, మనోహర్ అనే ఇద్దరు వ్యక్తులు ప్రయాణిస్తున్నారు. ఈ ముగ్గురికీ స్వల్ప గాయాలైనట్టు తెలుస్తోంది. డీసీఎం డ్రైవర్ మద్యం మత్తులో ఉండటమే ప్రమాదానికి కారణమనే విషయం తెలుస్తోంది.

# మొదటి రోజు ప్రశాంతంగా పదవ తరగతి వార్షిక పరీక్షలు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 18): మొదటి రోజు పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యాయి. సోమవారం ప్రారంభమైన మొదటి రోజు 4 కేంద్రాలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పరీక్షలు జరిగినట్లు ఎంఈవో మనోహర్ తెలిపారు. మొత్తం 789 మంది విద్యార్థులకు గాను 788 మంది పరీక్షలు హజరైనట్లు ఆయన తెలిపారు. కందుకూరు జిల్లా పరిషత్ పాఠశాల కేంద్రంలో ఒకరు గైర్హాజరు అయినట్లు ఎంఈవో తెలిపారు.నేదునూరు మోడల్ స్కూల్ పరీక్ష కేంద్రాన్ని ఎంఈవో,ఎంపీడీవో సరిత, అధికారులు పరిశీలించారు.



# కన్నుల పండువగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చ్ 18) ఆమనగల్లు పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం స్వామివారి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా వేద పండితుల మంత్రోచ్ఛరణాల మధ్య వైభవంగా స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. కళ్యాణోత్సవంలో పట్టణ ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన నాట్య మయూరి శాన్వి సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం కండె లింగయ్య సీతమ్మ కుమారులు భాస్కర్ . సుమన్ .భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వెంకటరమణ చారి. కృా ఎష్ణమాచార్యులు, అర్చకులు నిహాల్, అనిల్ కుమార్, వెంకటరమణ, సంజీవ్ పాండే, శ్రీకాంత్, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.



# బిర్యానీలో బొద్దింక

-బావర్చి రెస్టారెంట్‌లో బిర్యానీలో ప్రత్యక్షమైన బొద్దింక

-రూపాయలు 20,000 జరిమానా విధించిన మున్సిపల్ కమిషనర్

-మళ్లీ ఇటువంటి ఘటనలు జరిగితే హెూటల్ సీజ్ చేస్తామని ఆదేశాలు






శంకర్పల్లి మేజర్ న్యూస్( మార్చ్ 18)ఇటీవలే శంకర్ పల్లి లో పలు హోటల్లు మరియు రెస్టారెంట్లలో మున్సిపల్ అధికారులు తనిఖీలు చేసిన ఫలితం మాత్రం శూన్యంగా కనిపిస్తుంది. గత 15 రోజుల ముందు కొన్ని రెస్టారెంట్లలో కస్టమర్ల ఫిర్యాదు మేరకు మున్సిపల్ కమిషనర్ తనిఖీలు నిర్వహించి, జరిమానాలు విధించిన ఫలితం మాత్రం లేకపోలేదు. సోమవారం రోజున శంకర్పల్లి హైదరాబాద్ రోడ్డులోని బావర్చి రెస్టారెంట్లో బిర్యానీలో బొద్దింక కనబడడంతో ఒక కస్టమర్ మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. వెంటనే కమిషనర్ ఆదేశంతో మున్సిపల్ అధికారులు అశోక్, ఆనంద్ రెస్టారెంట్ తనిఖీ చేసి రూపాయిలు 20వేల జరిమానా విధించారు. మళ్లీ ఇటువంటి ఘటనలు తిరిగి జరిగితే రెస్టారెంట్లు సీజ్ చేస్తామని హెచ్చరించారు.